
# సూర్య

4th ANNIVERSARY

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

తెలంగాణలో పాతుకుపోవడమే టార్గెట్..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 01 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 365/ పేజీలు : 8 / వెల : రూ.5/-




### సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడితే

# కఠిన చర్యలు

- సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టడం వ్యవస్థీకృత నేరంగా మారింది
- అలాంటి వాటిపై ఉక్కుపాదం మోపుతాం..సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతాం
- తనకు డీజీపీగా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
- సీఎం 2047 లక్ష్యాన్ని నిర్ధేశించాం : ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్


2లో


**అమరావతి:** సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టడం వ్యవస్థీకృత నేరంగా మారిందని.. అలాంటి వాటిపై ఉక్కుపాదం మోపుతామని ఏపీ నూతన డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా స్పష్టం చేశారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు. తనకు డీజీపీగా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం 2047 లక్ష్యాన్ని నిర్ధేశించారని.. ఆ లక్ష్యం నెరవేర్చడంలో



### గన్నవరం తెదేపా ఆఫీసుపై దాడి కేసు..

## హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోం: సుప్రీం

- ఏపీ హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది
- తమ వద్దకు రావాల్సిన అసవరం లేదు.. కిందికోర్టుకు వెళ్లాలని ఆదేశిస్తూ హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది
- హైకోర్టు ఉత్తర్వులపై నిందితులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు
- రెండు వారాల్లో ట్రయల్ కోర్టును ఆశ్రయించేందుకు గడువు ఇచ్చింది

**అమరావతి:** గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో 33 మంది నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం.. ఏపీ హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. బెయిల్, ముందస్తు బెయిల్ కోసం నిందితులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. తమ వద్దకు రావాల్సిన అసవరం లేదని, కిందికోర్టుకు వెళ్లాలని ఆదేశిస్తూ హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు ఉత్తర్వులపై నిందితులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తాము కూడా ఈ వ్యవహారంలో ఎలాంటి జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు చెప్పిన విధంగా.. ముందస్తు బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం తేల్చి చెప్పింది. రెండు వారాల్లో ట్రయల్ కోర్టును ఆశ్రయించేందుకు గడువు ఇచ్చింది. అప్పటివరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఉన్నత స్థాయి కోర్టుల వ్యాఖ్యలతో సంబంధం లేకుండా నిర్ణయం తీసుకోవాలని కింది కోర్టుకు ధర్మాసనం సూచించింది. తాము కేసు మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది.

### ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే...

# సుస్థిర పాలన..!!


### నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ఎన్డీయే పక్షాలు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకుని పని చేయాలన్నారు. "తొలిసారి గెలిచిన, కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలి.

### ఈ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ఎన్డీయే పక్షాలు

- సమన్వయ సమావేశాలు ఏర్పాటుచేసుకుని పని చేయాలి
- తొలిసారి గెలిచిన, కొత్తగా వచ్చిన నేతలు చిత్తశుద్ధితో పని చేయాలి
- రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పట్లేదు
- గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నాం..
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత
- 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నాం
- ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, రాష్ట్రానికి వస్తున్న
- పెట్టుబడులు తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు
- ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది
- ఫిబ్రవరి 27న ఎన్నికల పోలింగ్..మార్చి 3న ఫలితాలను వెల్లడి

**అమరావతి:** ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన



ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ఎన్డీయే పక్షాలు సమన్వయ సమావేశాలు ఏర్పాటుచేసుకుని పని చేయాలన్నారు. "తొలిసారి గెలిచిన, కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలి. రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పట్లేదు. గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నాం. ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలు, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 27న ఎన్నికల పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఫలితాలను వెల్లడించనున్నారు.

### వాసవీ కన్యకాపరమేశ్వరికి పట్టువస్త్రాలు సమర్పించిన...

# సీఎం చంద్రబాబు

### 90 అడుగుల వాసవీ అమ్మవారి పంచలోహ విగ్రహానికి ఆయన పూజలు

### ఆ తల్లి రాష్ట్రాన్ని చల్లగా చూడాలని కోరుకున్నాను..

- గొప్ప చరిత్ర ఉన్న పెనుగొండ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం సంతోషకరం
- ప్రభుత్వం తరపున మొదటిసారి పట్టు వస్త్రాలు సమర్పించడం పూర్వజన్మ సుకృతం
- స్త్రీల ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పిన పార్వతీదేవి అంశతో పుట్టిన అమ్మవారు వాసవీ మాత
- కార్పొరేషన్ ద్వారా ఆర్యవైశ్యుల అభివృద్ధికి మరింత కృషి చేస్తాం
- సమాజం పట్ల అత్యంత బాధ్యతగల వ్యక్తులు ఆర్యవైశ్యులు
- రానున్న రోజుల్లో పెనుగొండ ఒక క్షేత్రంగా రూపొందుతుంది
- ఆర్యవైశ్యులు నీతి నిజాయితీతో కష్టపడి పని చేస్తారు
- సంపాదించిన దాంట్లో ప్రజాసేవకు కొంత ఖర్చు చేస్తారు
- స్వర్ణాంధ్ర-2047 ప్రకారం ముందుకు వెళ్తున్నాం..ఆర్యవైశ్యులు ప్రధాన పాత్ర పోషించాలి




2




**పెనుగొండ:** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో సీఎం చంద్రబాబు పర్యటించారు. స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సీఎంకు మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ ప్రధానార్చకులు, అధికారులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆ తర్వాత అమ్మవారికి చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**పూర్వజన్మ సుకృతం..** అనంతరం సమీపంలోని వాసవీధాంను సీఎం సందర్శించారు. 90 అడుగుల వాసవీ అమ్మవారి పంచలోహ విగ్రహానికి ఆయన పూజలు చేశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. "ఆ తల్లి రాష్ట్రాన్ని చల్లగా చూడాలని కోరుకున్నాను. గొప్ప చరిత్ర ఉన్న పెనుగొండ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం సంతోషకరం. ప్రభుత్వం తరపున మొదటిసారి పట్టు

### ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే

# డీఎస్సీ నోటిఫికేషన్

### విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ ప్రక్రియ చేపడతాం

- ఉమ్మడి ఏపీ, నవ్యాంధ్రలో 80 శాతం టీచర్ల నియామకం చేపట్టింది తెదేపానే..
- ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నాం..
- ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయాలు తీసుకుంటున్నాం
- విద్యా శాఖ కమిషనర్ ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటున్నారు
- టీచర్ల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు 'ట్రాన్స్‌ఫర్ యాక్ట్' తీసుకొస్తున్నాం
- విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదు
- గత ప్రభుత్వం రూ.3వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టింది
- జగన్ పెట్టిన ఫీజు బకాయిలపై వైకాపా ఆందోళన చేయడం విడ్డూరంగా ఉంది
- జగన్ పెట్టిన ధాన్యం పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు తీరుస్తున్నాం
- విద్యార్థులు, టీచర్ల వివరాలను వైకాపా ప్రభుత్వం గందరగోళం చేసింది
- జగన్ పెట్టిన ధాన్యం పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు తీరుస్తున్నాం
- ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్


2లో


**అమరావతి:** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ ప్రక్రియ చేపడతామన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఉమ్మడి ఏపీ, నవ్యాంధ్రలో 80 శాతం టీచర్ల నియామకం చేపట్టింది తెదేపానే అని గుర్తు చేశారు. "ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నాం. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ టీచర్ల



# వాసవీ కన్యకాపరమేశ్వరికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

**(మొదటిపేజి తరువాయి)** వస్త్రాలు సమర్పించడం పూర్వజన్మ సుకృతం. స్త్రీల ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పిన పార్వతీదేవి అంశతో పుట్టిన అమ్మవారు వాసవీ మాత. అహింస, ఆత్మగౌరవానికి ఈ అమ్మవారు ప్రతిరూపం. వాసవిని కొలిస్తే శాంతి, సంపద, రక్షణ నిండుగా లభిస్తాయి.



**కార్పొరేషన్ ద్వారా ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి...** సమాజం పట్ల అత్యంత బాధ్యతగల వ్యక్తులు ఆర్యవైశ్యులు. బెంగళూరులో ఉన్నవారు ఇక్కడ ఆలయాలు నిర్మించారంటే అది అమ్మవారి మహిమ. రానున్న రోజుల్లో పెనుగొండ ఒక క్షేత్రంగా రూపొందుతుంది. ఆర్యవైశ్యులు నీతి నిజాయితీతో కష్టపడి పని చేస్తారు. సంపాదించిన దాంట్లో ప్రజాసేవకు కొంత ఖర్చు చేస్తారు. ఒకప్పుడు కిరాణా దుకాణాలకు పరిమితమైన వారు.. ఇప్పుడు పెద్దపెద్ద వ్యాపారాలు చేస్తున్నారు. కార్పొరేషన్ ద్వారా ఆర్యవైశ్యుల అభివృద్ధికి మరింత కృషి చేస్తాం. స్వర్ణాంధ్ర-2047 ప్రకారం ముందుకు వెళ్తున్నాం ఇందులో ఆర్యవైశ్యులు ప్రధాన పాత్ర పోషించాలి" అని చంద్రబాబు అన్నారు. ఆర్యవైశ్యుల పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న పెనుగొండలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వ అధికార కార్యక్రమంగా నిర్వహిస్తున్నారు. ఆర్యవైశ్యుల చిరకాల కోరికను కూటమి సర్కారు నెరవేర్చడమేగాక నేరుగా ముఖ్యమంత్రి పాల్గొనడంతో భారీగా ఏర్పాట్లు చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే

# డీఎస్సీ నోటిఫికేషన్

**(మొదటిపేజి తరువాయి)** అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుం టున్నాం. విద్యా శాఖ కమిషనర్ ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులకు అందు బాటులో ఉంటున్నారు. వారి



సమస్యలు వింటున్నారు. టీచర్ల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు 'ట్రాన్స్‌ఫర్ యాక్ట్' తీసుకొస్తున్నాం. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదు. గత ప్రభుత్వం రూ.3వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టింది. మేం వచ్చాక రూ.800 కోట్లు చెల్లించాం. జగన్ పెట్టిన ఫీజు బకాయిలపై వైకాపా ఆందోళన చేయడం విడ్డూరంగా ఉంది. జగన్ పెట్టిన ధాన్యం పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు తీరుస్తున్నాం. విద్యార్థులు, టీచర్ల వివరాలను వైకాపా ప్రభుత్వం గందరగోళం చేసింది. విద్యార్థుల సంఖ్య కచ్చితంగా తెలుసుకునేందుకు అపార్ కార్డ్ విధానం, ప్రభుత్వ బడుల్లో డ్రాపవుట్స్ తగ్గించేందుకు ప్రత్యేక వ్యవస్థ తెస్తున్నాం" అని మంత్రి లోకేశ్ తెలిపారు.

## సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడితే

# కఠిన చర్యలు

**(మొదటిపేజి తరువాయి)** పోలీసు శాఖ తన వంతు బాధ్యత నిర్వహిస్తుందన్నారు. గత ఏడు నెలల్లో పోలీసు శాఖలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు.. వాటి వినియోగంపై దృష్టి పెడతామన్నారు. సీసీటీఎన్ఎస్‌కు అనుసంధానం చేసి.. ఫేస్ రికగ్నిషన్ పరిజ్ఞానం ద్వారా నిందితులను త్వరగా గుర్తించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పోలీసు విధులను నిర్వర్తిస్తామన్నారు. పోలీసులకు మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టి వారి సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటే మెరుగైన సేవలందించగలుగుతారన్నారు.

## నో హెల్మెట్, నో ఇన్స్యూరెన్స్.. నో పెట్రోల్.. త్వరలోనే హైదరాబాద్‌లో..

**నో హెల్మెట్..నో ఇన్సూరెన్స్... నో పెట్రోల్, డీజిల్..! కొత్త నిబంధనలు కేంద్ర కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొస్తుంది. వాహనాలపై కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. అన్ని వాహనాలకు థర్డ్ పార్టీ బీమా తప్పనిసరి చేసింది. బీమా లేకపోతే పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయలేరు.**



తెలంగాణలో కూడా నో హెల్మెట్, నో ఇన్స్యూరెన్స్.. నో పెట్రోల్ ను అమలు చేసే విధంగా చర్యలు చేపడతామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారు. రోడ్డు రవాణా మాసోత్సవలలో భాగంగా దీనిపై ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అతి తొందర్లో తెలంగాణలో కూడా నో హెల్మెట్, నో ఇన్స్యూరెన్స్.. నో పెట్రోల్ ను అమలు చేస్తామన్నారు. మోటారు వాహనాల చట్టం-1988 ప్రకారం అన్ని మోటారు వాహనాలకు తప్ప నిసరిగా థర్డ్ పార్టీ బీమా పాలసీ ఉండాలి. కానీ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డీఏ) 24 లో దేశంలో 40 కోట్ల వాహనాలు ఉన్నాయని అంచనా వేస్తే అందులో దాదాపు 50 శాతం వాహనాలకు మాత్రమే బీమా ఉందని తెలుస్తున్నది. కొత్త నిబంధనల ప్రకారం బీమా లేకుండా వాహనం నడుపుతూ మొదటిసారి పట్టుబడితే 2,000 రూపాయలు జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించవచ్చు. రెండోసారి పట్టుబడితే 4,000 రూపాయలు వరకు జరిమానా ఉంటుంది.

## కోనసీమ తిరుమలలో

# భక్తుల అవస్థలు..

### సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు..

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం అప్పనపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయానికి నిత్యం వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుండి భక్తులు వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోవడానికి వస్తూ ఉంటారు. ఇంతటి విశిష్ట ఆలయానికి 2015లో చేసిన డెవలప్మెంట్ తప్ప మరల..**



పవిత్ర పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమలగా పేరుగాంచిన అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయానికి నిత్యం పలు రాష్ట్రాలు, జిల్లాల నుండి స్వామిని దర్శించుకోవడానికి వేలమంది భక్తులకు కనీస సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శని, ఆదివారాల్లో కార్తీకమాసం,సంక్రాంతి, ముక్కోటి ఏకాదశి లాటి పవిత్రమైన రోజులు వచ్చినప్పుడు భక్తులు దేవస్థాన ప్రాంగణంలో సరియైన సౌకర్యాలు చాలా అవస్థలు పడుతున్నామని భక్తులు ఆవేదన చెందుతున్నారు.

1. ఆలయానికి వెళ్లి ప్రధాన మార్గంలో వారాంతపు సంత నిర్వహించడంతో ఒకవైపు చేపలు మార్కెట్ మరొకవైపు మాంసపు దుకాణాలు భక్తులను విస్మయానికి గురి చేస్తున్నాయని భక్తులు ఆవేదన పడుతున్నారు. 2. కార్లు, బైకులు పార్కింగ్ చేసుకునేందుకు ప్లేస్ లేక తీవ్ర అస్వస్థతలు పడుతున్నారని స్థానికుల ఆరోపణ.. 3. వశిష్ట వైనితేయి నదీ తీరంలో పుణ్య స్నానాలు భక్తులు తాకిడి ఎక్కువగా ఉన్న సమయంలో రెండే రెండు బాత్రూంలో ఉండటంతో స్నానం చేసి బట్టలు మార్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నా మహిళా భక్తులు ఆవేదన. 4. పవిత్ర రోజుల సమయాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నపుడు క్యూలైన్లు లేక ఎండలోని నిలబడి భక్తులు దర్శనాలకు అవస్తలు పడుతున్నామని భక్తులు ఆవేదన.. 5. రాష్ట్రంలో మొట్టమొదటిసారి నిత్యాన్నదానాన్ని ప్రవేశపెట్టిన దేవస్థానం అప్పనపల్లి. అటువంటి దేవస్థానంలో నేడు భక్తులకు అన్నప్రసాదాన్ని తయారుచేసే వంటశాల చిన్నదవడం, బోజన శాల సరిపోకపోవడం పట్ల భక్తులు గంటలు సమయం ప్రసాదాన్ని స్వీకరించడానికి సమయం పట్టడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్న భక్తులు. 6.వీఐపీ భక్తులు దర్శనాలకు సమయం ఎక్కువ కేటాయించడంతో సామాన్య భక్తులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. 7. ఆలయ ప్రాంగణంలో త్రాగుటకు ప్యూరిఫై వాటర్ ప్లాంట్ లేకపోవడంపై భక్తులకు పంచాయతీ వాటర్ సప్లయ్ చేయటం అన్యాయం అని స్థానికులు ఆరోపణ .. 8. పవిత్ర పుణ్యక్షేత్రం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయానికి భక్తులు రావడానికి, పోవడానికి కనీస రవాణా సౌకర్యాలు లేవని ఓకే ఒక ఆర్టీసీ బస్ అప్పనపల్లి నుండీ పాలకొల్లు వరకు త్రిప్పడం కరెక్ట్ కాదని అంటున్న భక్తులు 9. ఆలయం సమీపంలో ఉన్న మూడు ఎకరాల కొబ్బరి తోట నది కోతకు గురై సుమారు ఎకరంన్నర కొబ్బరి తోట నది గర్భంలో కలిసిపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రోవెన్స్ నిర్మాణం చేపట్టి నదీపాతాన్ని కట్టడి చేయకపోతే రానున్న రోజుల్లో అప్పనపల్లి గ్రామం కనుమరుగయ్యే పరిస్థితులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు. కోనసీమ తిరుమలగా గొప్పగా పిలవబడే ఆలయ సమీపంలో కారు , బైకులు పార్కింగ్ ప్లేస్ లేక నాన్న అవస్థలు పడుతున్నామని భక్తులు ఆవేదన. సుధీరా ప్రాంతాల నుండి అప్పనపల్లి రావడానికి బస్సు సౌకర్యాలు లేవని, అప్పనపల్లికి వచ్చే దారి మూడు కిలోమీటర్లు మేర అధ్వానంగా ఉందని %చీణూ% కూటమి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సత్యనారాయణ ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్న భక్తులు..

# ఏపీ వ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లు కిటకిట..

## ఒక్క రోజులో 100 కోట్లుగా పైగా రెవిన్యూ

**- ఏపీలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు కళకళలాడుతున్నాయ్. శనివారం నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమల్లోకి రానుండటంతో... ఎక్కడా చూదు ఫుల్ రష్ కనిపిస్తోంది. మరి ఆ రేంజ్ తాకిడికి ఇన్‌కమ్ ఎలా ఉందాలి...? యస్.. ఓవర్ నైట్‌లో రెవెన్యూ వందకోట్లు దాటేసింది. ఆ డీటెయిల్స్ తెలుసుకుందాం పదండి...**

ఏపీ వ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లు కిటకిటలాడు తున్నాయి. గురువారం నుంచి ఆఫీసుల్లో రష్ కొనసాగుతుంది. గురువారం ఒక్కరోజే రాష్ట్రంలో 14250 రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఒక్కరోజులో ప్రభుత్వానికి 107కోట్ల ఆదాయం వచ్చింది. గురువారం అత్యధికంగా గుంటూరు జిల్లాలో 1184 రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఎన్టీఆర్ జిల్లాలో 946, పల్నాడులో 944, విశాఖలో 658 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. అయితే అల్లూరి అల్లూరి జిల్లాలో మాత్రం ఎలాంటి రిజిస్ట్రేషన్లు అవ్వాయి. ఇక శనివారం నుంచే ఏపీలో కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. అలాగే భూముల మార్కెట్ ధరలు కూడా పెంచుతున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే నిత్యం 70 నుంచి 80 రిజిస్ట్రేషన్లు జరిగే కార్యాలయాల్లోనూ.. గత మూడ్రోజుల




నుంచి 150 నుంచి 170 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఈ రేంజ్ తాకిడికి పలు చోట్ల సర్వర్లూ మొరాయిస్తున్నాయి. ఇటు గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రాష్ట్రంలో ఎక్కడాలేని రద్దీ కనిపిస్తోంది. గ్రోత్ కారిడార్లలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నారు. ఛార్జీల పెంపు సాధారణంగా 15 నుంచి 20 శాతం మధ్య ఉంటుంది. రెవెన్యూ ఆదాయం పెంపు రాష్ట్రాభివృద్ధికి ఉపయోగ పడుతుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను క్రమబద్ధీకరిస్తున్నారు.. కొన్ని చోట్ల ధరలు తగ్గితే.. మరికొన్ని చోట్ల పెరగనున్నాయి. గతంలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు శాస్త్రీయ పద్ధతిలో చేయలేదని, దీని కారణంగా చాలా చోట్ల భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెంచకూడదని ప్రభుత్వం నిర్ణయించింది.

## అటు గుంటూరు.. ఇటు హిందూపురం..

# కాకరేపుతోన్న క్యాంపు రాజకీయం!

**రాజకీయాలందు ఏపీ రాజకీయాలు వేరయా...! అని మరోసారి రుజువైంది. ఎన్నిక చిన్నదైనా.. రాజకీయం మాత్రం తగ్గేదేలే అన్నట్లుంది. అటు గుంటూరులో మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు.. ఇటు హిందూపురంలో మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక కాక పుట్టిస్తోంది. మరి ఎవరి క్యాంపు పాలిటిక్స్ ఫలితాన్నిస్తాయన్నది తెలియాలంటే ఫిబ్రవరి 3వరకు ఆగాల్సిందే..!**

ఆంధ్రప్రదేశ్‌లో క్యాంపు పాలిటిక్స్ కాకరేపుతున్నాయి. పోటాపోటీ వ్యూహాలతో అటు తెలుగు దేశం.. ఇటు వైస్సార్ కాంగ్రెస్ పార్టీలు రాజకీయాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.



గుంటూరులో క్యాంపు రాజకీయం ఓరేంజ్‌లో ఘాటెక్కిస్తుంటే.. హిందూపురంలోనూ అదే తంతు జోరుగా నడుస్తోంది..! అసలేంటి క్యాంపు కథ..? తెలుసుకుందాం..! రాజకీయాలందు ఏపీ రాజకీయాలు వేరయా ! అని మరోసారి రుజువైంది. ఎన్నిక చిన్నదైనా.. రాజకీయం మాత్రం తగ్గేదేలే అన్నట్లుంది. అటు గుంటూరులో మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు.. ఇటు హిందూపురంలో మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక కాక పుట్టిస్తోంది. అసలేం జరుగుతోంది..? ఏం జరగబోతోందన్న ఉత్కంఠ పెంచుతున్నాయి. గుంటూరులో స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఆసక్తిరేపుతున్నాయి. ఇప్పటికే స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగా, బరిలో 12 మంది నిలిచారు. వైసీపీ, టీడీపీల నుంచి చెరో ఆరుగురు పోటీలో ఉన్నారు. ఫిబ్రవరి 3న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నిక రోజు 50 శాతం ఓట్లు వచ్చిన వారిని గెలిచినట్టు ప్రకటిస్తారు. అదంతా ఓకే.. కానీ ఇప్పుడు ఎన్నికను రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడమే రాజకీయ రచ్చకు కారణమవుతోంది. ఎన్నికల నాటికి కార్పొరేటర్లు చేజారకుండా ఉండేలా అటు వైసీపీ, ఇటు టీడీపీ క్యాంపు రాజకీయాలు చేస్తుండటం కాకరేపుతున్నాయి. 2021లో గుంటూరు కార్పొరేషన్ ఎన్నికలు జరగ్గా, 57 డివిజన్లలో 47 వైసీపీనే గెలిచింది. టీడీపీ 8, జనసేన 2 చోట్ల గెలిచాయి. అసెంబ్లీ ఎన్నికల తర్వాత 14 మంది కార్పొరేటర్లు ఎన్డీయే కూటమి పార్టీలలో చేరిపోయారు. దీంతో.. కూటమి బలం 24కి పెరిగింది. ప్రస్తుతం వైసీపీ శిబిరంలో ఉన్న 30 మందిలో మరికొందరు చేజారిపోతారనే అనుమానంతో క్యాంప్ రాజకీయాలకు తెరతీసింది వైసీపీ. అటు కూటమి సైతం తమ దగ్గర ఉన్న కార్పొరేటర్లు పక్కచూపులు చూడకుండా క్యాంపునకు తరలించింది. ఇటు సత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపాలిటీలోనూ క్యాంప్ రాజకీయం కాక పుట్టిస్తోంది. వైసీపీ నుంచి గెలిచి ఛైర్‌పర్సన్ ఇంద్రజ.. ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరడంతో ఛైర్మన్ పీఠం ఖాళీ అయింది. ఫిబ్రవరి 3న మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక జరగనుండడంతో టీడీపీ అలెర్ట్ అయింది. 20మంది కౌన్సిలర్లను బెంగళూరు క్యాంపునకు తరలించడంతో హిందూపురం రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఇక, గత మున్సిపల్ ఎన్నికల్లో హిందూపురం మున్సిపాలిటీలోని 38 వార్డుల్లో వైసీపీ 30 గెలుచుకోగా.. టీడీపీ ఆరు స్థానాలకే పరిమితం అయింది. బీజేపీ, ఎంఐఎం చెరో ఒక్కో వార్డు గెలుచుకున్నాయి. అయితే.. కూటమి అధికారంలోకి వచ్చాక 14మంది వైసీపీ కౌన్సిలర్లు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ క్రమంలోనే.. ఫిబ్రవరి 3న హిందూపురం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుండడంతో కౌన్సిలర్లు చేజారకుండా టీడీపీ క్యాంపు రాజకీయాలు చేపట్టింది. ఇక ఫిబ్రవరి 3వ తేదీన బెంగళూరు క్యాంపు నుంచి కౌన్సిలర్లు నేరుగా హిందూపురం మున్సిపల్ కార్యాలయానికి చేరుకునేలా టీడీపీ ఏర్పాట్లు చేస్తోంది. మొత్తంగా.. అటు గుంటూరు, ఇటు హిందూపురంలో క్యాంపు రాజకీయం ఆసక్తికరంగా మారింది. మరి ఎవరి క్యాంపు పాలిటిక్స్ ఫలితాన్నిస్తాయన్నది తెలియాలంటే ఫిబ్రవరి 3వరకు ఆగాల్సిందే !

# తెలంగాణలో పాతుకుపోవడమే టార్గెట్..

### క్షేత్రస్థాయి ప్రక్షాళన షురూ..!

**తెలంగాణ బీజేపీ క్షేత్రస్థాయి ప్రక్షాళన షురూ అయ్యింది. ముందుగా జిల్లాలు, మండలాలపై నజర్ వేసింది. త్వరలోనే ప్రతీ జిల్లాకు అధ్యక్షుల ఎంపిక జరగబోతోంది. జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి రావడంతో ఇక ఫిబ్రవరి 10 నాటికి రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కూడా పూర్తవుతుందని.. బీజేపీ కొత్త రథసారథి త్వరలోనే రానున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.**

తెలంగాణలో పాతుకుపోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. జిల్లా అధ్యక్షుల ఎంపికకు అంతా రెడీ చేసుకుంది. ఇక అభ్యర్థులు నామినేషన్లు వేస్తే.. లిస్ట్ ప్రకటించడమే తరువాయి..! ఈ నేపథ్యంలో తమకు నచ్చిన వారిని జిల్లా అధ్యక్షులుగా చేయడానికి కొందరు ముఖ్యనేతలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. జిల్లాల లిస్టు వచ్చిన పది రోజుల్లోనే రాష్ట్ర అధ్యక్షుడి



పేరు కూడా వస్తుందని కమలం పార్టీ నేతలంటున్నారు. మొత్తానికి తెలంగాణ బీజేపీ క్షేత్రస్థాయి ప్రక్షాళన షురూ అయ్యింది. ముందుగా జిల్లాలు, మండలాలపై నజర్ వేసింది. త్వరలోనే ప్రతీ జిల్లాకు అధ్యక్షుల ఎంపిక జరగబోతోంది. సంక్రాంతికే అనుకున్నా.. వాయిదా పడుతూ వస్తున్న ఈ ప్రక్రియకు అధినాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో శనివారం(ఫిబ్రవరి 1) నామినేషన్లను స్వీకరించనున్నారు. దాదాపు 27 జిల్లాలకు జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను అధిష్టానం పూర్తి చేయగా.. వారి నుంచి నామినేషన్లు తీసుకుని లిస్టును ప్రకటించడమే మిగిలి ఉంది. తెలంగాణలో 38 జిల్లాలు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా జిల్లాల అధ్యక్షులు ఎంపిక పూర్తి అయితేనే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో 20కి పైగా జిల్లాల అధ్యక్షులు ఎంపిక పూర్తి చేయాలని చాలా రోజుల నుంచి కమలం పార్టీ అధినాయకత్వం ఆలోచిస్తోంది. ఈ నేపథ్యంలో 27 జిల్లాల అధ్యక్షులపై నేతలు ఏకాభిప్రాయానికి రావడంతో వారి ఎంపిక ప్రక్రియకు లైన్ క్లియర్ అయింది. సంస్థాగతంగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టేందుకు రెడీ అవుతోంది బీజేపీ. అందుకే త్వరగా పార్టీ నేతలకు ఎన్నుకునే ప్రక్రియ చేపట్టాలని చూస్తోంది. జనవరి నెలలోనే జిల్లా అధ్యక్షులు ఎంపికలతో పాటు రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక కూడా పూర్తి చేయాలని భావించింది. కానీ కొన్ని జిల్లాల అధ్యక్షుల ఎంపికలో సమన్వయం లేకపోవడం, పైరవీలు పెరగడంతో ఆ ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ జిల్లాలతో పాటు హైదరాబాదు రంగారెడ్డి జిల్లాల్లో తమ మనుషులనే జిల్లా అధ్యక్షులుగా చేయాలన్న పట్టుదలతో ముఖ్య నేతలు ఉండడంతో ఈ ప్రక్రియ ఆలస్యమైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందరితో సమన్వయం చేసుకుని బిజెపి రాష్ట్ర ఇంచార్జి సునీల్ బన్సల్, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి జాబితాను అధిష్టానానికి పంపడంతో అందులోని పేర్లను బీజేపీ అధిష్టానం క్లియర్ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రిటర్నింగ్ అధికారులతో సునీల్ భన్సల్, కిషన్ రెడ్డి, అరవింద్ మీనన్, అభయ్ పార్టీ జిల్లాల నేతలతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో జిల్లా అధ్యక్షుల ఎంపికకు లైన్ క్లియర్ చేస్తూ.. శనివారం నామినేషన్లు తీసుకోవాలని, ఆదివారం జిల్లా అధ్యక్షుల ప్రకటన చేయాలని సూచించారు. తొలుత రాష్ట్ర నేతలు ఒక్కో జిల్లాకు ముగ్గురు పేర్ల చొప్పున జాబితాను పంపగా అందులోంచి ఒక్కొక్కరి పేరును అధిష్టానం సెలెక్ట్ చేసి తిరిగి పంపితే వారి దగ్గర నుంచి నామినేషన్లను శనివారం తీసుకొనన్నారు. మిగిలిన జిల్లాల అధ్యక్షులకు కొత్త రాష్ట్ర అధ్యక్షుడు వచ్చిన తర్వాత ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది.

# పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకారం అందించండి

**వైద్యులు స్థానికంగా ఉండి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి..ప్రైవేటు వైద్యశాలపై వారి ఆషక్తిని ప్రభుత్వ వైద్యశాల పైనే సేవలు ఉండేలా చుడాలి**

**పత్తికొండ సిహెచ్ సి ప్రభుత్వాసుపత్రిని 100 పడకలకు పెంచాలి..వైద్య ఆరోగ్య శాఖామంత్రిని కోరిన బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు**

**పత్తికొండ జనవరి 31సూర్య న్యూస్** పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను పత్తికొండ బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు కోరారు. శుక్రవారం పాత్రికేయులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను ప్రత్యేకంగా కలిసి పత్తికొండ ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికీ పూర్తి సహాయ సహకారాలు అందించి పత్తికొండ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరానని ఆయన తెలిపారు. గతకొన్నేళ్లుగా ఆసుపత్రి ఏ మంత్రం అభివృద్ధికి నోచుకోక పూర్తి వెనుకబడిపోయిందన్నారు. జిల్లాలో వెనుకబడిన నియోజకవర్గాల్లో పడమటి ప్రాంతమైన పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని తెలిపామన్నారు. నిత్యం ఈ ప్రాంతంలో కరువు కాటకాలే ఉన్నాయని వివరించామన్నారు. గత కొన్నేళ్లుగా వైద్యశాల రూపురేఖల్లో మార్పులు చోటు చేసుకోలేదని వివరించామన్నారు. ఈ వైద్యశాల అభివృద్ధి మాత్రం ఎక్కడా వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో 80 శాతం పైగా నిరుపేద కుటుంబాలే, కూలీ పనులు చేసుకుంటే తప్ప పూట గడవని ప్రజానికమే ఇక్కడ ఉన్నట్టు మంత్రికి వివరించామన్నారు. ఇక్కడి ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపామన్న రు. పత్తికొండ ప్రభుత్వాసుపత్రిలో అత్యవసర చికిత్సలకు ఏమాత్రం తావులేదు అన్నారు. కేవలం పత్తికొండ ప్రభుత్వ వైద్యశాల ప్రథమ చికిత్స కేంద్రంగా ఉందన్నారు. అత్యవసర చికిత్సల కోసం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కర్నూలు నగరానికి వెళ్లాల్సి వస్తుందన్నారు. ఆయా వ్యాదులకు సంబంధించిన, అత్యవసర చికిత్సల వైద్యులు కూడా స్థానికంగా అందుబాటులో ఉండకపోవడంతో రోగులు తీవ్ర ఇంబందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. సరైన రోగ నిర్ధారణ పరీక్షా కేంద్రం లేక పోవడంతో, ప్రైవేటు కేంద్రాలను రోగులు





ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. దీంతో ఆయా కేంద్రాలు రోగ నిర్ధారణ పరీక్షలకు ముక్కుపిండి వసూళ్లు చేస్తూ, పరీక్షలకే జోబులు కాలి చేస్తున్నారన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళల సాధారణ ప్రసవాలను సైతం స్థానిక వైద్యులు ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు నిర్వహించకుండా, ప్రైవేటు ఆసుపత్రిలకు సిఫారసు చేసి పంపుతుండం ఆవేదనకు గురిచేస్తోందన్నారు. ప్రమాదాలు సంభవించి అత్యవసర పరిస్థితుల్లో వైద్యశాలకు బాధితులు వస్తే ఈ వైద్యశాలలో కేవలం ప్రథమచికిత్స మాత్రమే నిర్వహించి, జిల్లా కేంద్రాలకు సిఫారస్ చేస్తున్నట్టు మంత్రికి వివరించామన్నారు. పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందన్నారు.జనాభా పెరిగినా ఆసుపత్రి స్థాయి పెరగక పోవడమే కాకుండా, అభివృద్ధిలో సైతం పూర్తిగా వెనుకబడి పోవడం విచారకరంగా ఉందన్నారు. " రెక్కాడితే గాని డొక్కాడని బడుగు జీవుల ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాల స్థితి గతులలో సమూల మార్పులను తీసుకవచ్చి అభివృద్ధి బాటలో నడిపించాలని మంత్రిని కోరామన్నారు. పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలను 30 పడకల ఆసుపత్రి స్థాయి నుంచి 100 పడకల స్థాయికి పెంచాలని మంత్రిని కోరామన్నారు. అలాగే ఆసుపత్రిలో సేవలు విస్తృత పరచే ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్యశాలకు పూర్తి స్థాయిలో సిబ్బంది నియామకం చూడాలన్నారు. స్థానికంగానే వైద్యులు ఉండి రోగులకు సేవలు అందించే చర్యలను తీసుకోవడమే కాకుండా, అత్యవసర చికిత్సలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. ఇప్పటికైన వెనుకబడిన తమ ప్రాంత ప్రభుత్వ వైద్యశాలపై చొరవ చూపిస్తూ, అభివృద్ధి వైపు నడిపించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ను కోరామని గోవర్ధన్ నాయుడు వివరించారు.ఇందుకు స్పందించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కచ్చితంగా పత్తికొండ సి హెచ్ సి ఆసుపత్రి పై దృష్టి సారించి అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారని గోవర్ధన్ నాయుడు తెలియజేశారు.

---

### జగ్గయ్యపేట పట్టణంలో

## ఫ్లెక్సీల కలకలం

**జగ్గయ్యపేట జనవరి 31 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణాన్ని ఫ్లెక్సీ రహిత పట్టణంగా తీర్చుదిద్దుతానని ప్రజలకు మాటిచ్చిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కానీ పట్టణంలో జరుగు తున్న కార్యక్రమాలు, పండుగలు, మీటింగ్లు సంబంధించి ఎంతో మంది ఫ్లెక్సీలు పెడుతు న్నారు. ఆ ఫ్లెక్సీలు పెట్టినవారు మరల దాన్ని తీయకపోవడంతో మున్సిపాలిటీ సిబ్బంది వారు ఆ ఫ్లెక్సీలు తొలగిస్తుంటే మా ఫ్లెక్సీలను మీరు ఎందుకు తీస్తున్నారని పట్టణంలో ఫ్లెక్సీల కలకలం జరుగుతుంది.శుక్రవారం జగ్గయ్యపేటలో మున్సిపాలిటీ సిబ్బందిపై హిందూ సంఘాల నాయకులు మా ఫ్లెక్సీలు మీరు ఎందుకు తీసేస్తున్నారు అని అడగడం జరిగింది, ఈ విషయంపై కొద్దిసేపు వాగ్వాదం జరిగింది.వెంటనే జగ్గయ్యపేట ఇద్దరు ఎస్ఐలు వచ్చి వారికి నచ్చజెప్పి ఇరువురిని సమాధానపరచడం జరిగింది.ఇటువంటి ఫ్లెక్సీల వాగ్వాదాలు ఎంతవరకు దారి తీస్తాయో అని ప్రజల్లో ఆందోళన నెలకొంది.ఈ ఫ్లెక్సీలు వల్ల మతపరమైన విభేదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు.ఇటువంటివి మరల జగ్గయ్యపేటలో జరగకుండా మున్సిపాలిటీ చైర్మన్, సిబ్బంది మరియు ఎమ్మెల్యే ఈ విషయంపై మంచి నిర్ణయం తీసుకొని ప్రజల్లో మతపరమైన విభేదాలు రాకుండా చూడాలని, ఐక్యమత్యంతో రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్చ హక్కుని ఉపయోగిస్తూ ప్రతి ఒక్కరు రాజ్యాంగ హక్కును పాటిస్తూ ఐక్యతతో కలిసి ఉండాలన్నది ప్రజల అభిప్రాయం.




### ఎస్ఓపి పోస్టర్లను ప్రదర్శించిన...

## వెహికల్ ఇన్స్పెక్టర్ బివి ప్రసాద్ ట్రాఫిక్ సీఐ హాజీవలి



**పులివెందుల జనవరి 31 సూర్య న్యూస్:** పులివెందుల పట్నంలోని ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి పోలీస్ స్టేషన్ సమీపాలలో శుక్రవారం ఉదయం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ బివి ప్రసాద్ ట్రాఫిక్ సిఐ హాజీ వలి గుడ్ సమారిటన్ లా స్' పోస్టర్లను ప్రదర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని సీట్లు బెల్ట్ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదు అన్నారు, అలా ఎవరైనా చేస్తే చట్టానికి విరుద్ధంగా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు సన్నాహాలు

**కర్నూలు జనవరి 31సూర్య న్యూస్** కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సన్నోహాలు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు పి, హనుమంతరావు చౌదరి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐ.టి విద్యాశాఖ మంత్రినారా లోకేష్ బాబు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బెంచ్ ఏర్పాటు కోసం మొదట రాష్ట్ర మంత్రిమండలిలో ఆ తర్వాత శాసనసభలో తీర్మానం చేశారన్నారు.ఈ ప్రతిపాదనపై అభిప్రాయాలను తెలిపేందుకు కాంపిటెంట్ అథారిటీ (హైకోర్టు న్యాయమూర్తులు-ఫుల్ కోర్ట్) ముందు ఈ వ్యవహారాన్ని ఉంచాలని గతేడాది అక్టోబరు 28 నే హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కు లేఖ రాశారని, దానికి స్పందనగానే ఇప్పుడు 15 మంది న్యాయ మూర్తులకు సరిపడా సౌకర్యాలకు సంబంధించిన పూర్తి వివరాలు అందచేయమని హైకోర్టు రిజిస్ట్రార్ అడిగారన్నారు.హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ వేగం అందుకొని ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం నిబద్దత పాటించిందని హనుమంతరావు అన్నారు.



## కొత్తపేట డీఎస్పీగా సుంకర మురళీమోహన్

**కొత్తపేట జనవరి 31సూర్య న్యూస్ :** కొత్తపేట డిఎస్పీగా సుంకర మురళీమోహన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తపేట సభ డివిజన్ పరిధిలో ఉన్న సబ్ ఇన్స్పెక్టర్లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఇక్కడ డిఎస్పీగా పనిచేసిన గోవింద రావు విశాఖపట్నం బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరిం చిన మురళీమోహన్ మాట్లాడుతూ ప్రజలకు భద్రత కల్పించే విషయంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. అలాగే గంజాయి, దొంగతనాలు పై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈయన 1999- నుండి 2005 సమయంలో కొత్తపేట ఎస్సైగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



### క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించిన

## పిహెచ్సి వైద్యురాలు స్వాతిసాయి

**వేంపల్లె జనవరి 31సూర్య న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ వ్యాధి నివారణపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్





ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణకు పరిష్కార అంశం మీద పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి సదస్సు నిర్వహించారు. శారీరక శ్రమ లేకపోవడం, ప్లాస్టిక్ వస్తువుల వాడకం, రసాయన ఎరువుల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. క్యాన్సర్ లక్షణాలు గుర్తించడం, నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్క్రీనింగ్ పద్దతులు వంటి విషయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యోగాంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర,ఎన్ఎస్ఎస్ అధికారులు ఓబుల్‌రెడ్డి,మల్లేశ్వరమ్మ,అధ్యాపకులు పాల్గొన్నారు.

---

### మోదుకూరు ఊడుగులమ్మను దర్శించుకున్న

## యువ నాయకులు సంజీవ్




**ఆలమూరు జనవరి 31 సూర్య న్యూస్ :** ఆలమూరు మండలం మోదుకూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ ఊడుగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలలో భాగంగా గురువారం తీర్థ మహోత్సవం సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ యువ నాయకులు బండారు సంజీవ్, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, వంటిపల్లి



పాపారావు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. అనంతరం అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

### ఎంపీడీఓ నిర్మలకుమారికి...

## ఘనంగా సత్కారం



**శింగనమల జనవరి 31సూర్య న్యూస్** గత మూడున్నర సంవత్సరాలుగా సింగనమల ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన నిర్మలకుమారి నేడు శుక్రవారం పదవీ విరమణ సందర్భంగా తహసీల్దార్ బ్రాహ్మయ్య.ఎంపిపి యోగేశ్వరి. ఇంచార్జ్ ఎంపీడీఓ ఏ. భాస్కర్. మండల వ్యసాయఅధికారి ఎన్ అన్వేష్ కుమార్. వైఎస్ఆర్సిపి మండల నాయకుడు బొమ్మనశ్రీరామిరెడ్డి. టీ డి పి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ.ఏ పి ఓ శ్రీదేవి. ఏ పి ఎం వీరనారప్ప. పశు వైద్యాధికారి కిరణ్ కుమార్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి లీలారాణి. సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి.ఎం పి డి ఓ కార్యాలయం అధికారులు. మండల వ్యాప్తంగా పనిచేస్తున్న అధికారులు. ఉద్యోగులు. పాలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ దంపతులు నిర్మలకుమారి పి. రంగనాయకులు ను శాలవాతో సత్కరించి పూల బొకేలు అందించి ఘనంగా సన్మానించారు.

### వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి

## పట్టు వస్త్రాలు అందించిన ఎమ్మెల్యే డా"చదలవాడ



**నరసరావుపేట జనవరి 31సూర్య న్యూస్** పట్టణంలో వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి గుండప్రవేశ కార్యక్రమం నిర్వహించారు నరసరావుపేట శ్యాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ గుండప్రవేశ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర పండుగగా అన్ని కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయాలలో నిర్వహించాలని జీవోను విడుదల చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

---

### ఆర్టీసీ డ్రైవర్ గా డిపో స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో

# అవార్డు రివార్డులు ఆయన సొంతం

**భక్తవత్సలు ఘనంగా అధికారులు నాయకులు సహ ఉద్యోగులు**

**నాయుడుపేట జనవరి 31 సూర్య న్యూస్** స్థానిక నాయుడుపేటలో నివాసం ఉండే ఆర్టీసీ డ్రైవర్ కె భక్తవత్సలు గత 36 సంవత్సరాలుగా ఆర్టీసీ సేవలు అందించి నేడు రిటైర్డ్ అవుతున్న సందర్భంగా నేషనల్ మజీద్ యూనియన్ ( ఎన్ఎంయుఏ) ఆర్టీసీ డిపో సెక్రటరీ పసల చంద్రయ్య మరియు వాకాడు ఆర్టీసీ డిపో సిబ్బంది సహ ఉద్యోగులు అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా ఆర్టీసీ సేవలు అందించిన మా సహ ఉద్యోగి భక్తవత్సలు నేటి వరకు ఎలాంటి రిమార్క్ లేకుండా డిపోస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో, ఎన్నో అవార్డులు రివార్డులు తీసుకున్న నిజాయితీగల వ్యక్తిని తను పనిచేస్తున్న వృత్తిపట్ల నిబద్ధతతో నిజాయితీతో ఉంటూ నేటితరం ఉద్యోగస్తులకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తిని పలువురు ఆయనని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన






మాట్లాడుతూ గత 36 సంవత్సరాలు నా కుటుంబంతో కన్నా మా సహ ఉద్యోగులు అధికారంతోనే కాలం గడిచిపోయిందని వీరందరూ వీడి వెళుతున్నందుకు వ్యక్తిగతంగా ఎంతో బాధగా ఉందని నేను ఏనాడూ అవార్డుల కోసం రివార్డుల కోసం పనిచేయలేదని మనం చేసే పనిలో నిజాయితీ ఉంటే ప్రజలకు అంకిత భావంతో సేవ చేస్తే అవార్డులు రివార్డులు వాటంతావే వస్తాయి, నేటి ఉద్యోగస్తు లకు ఒకటే చెప్పదలుచు కున్నాను ఏనాడైతే ప్రయాణికులను "ప్రయాణికులు మన దేవులు"గా భావించి మన మనం ఉద్యోగం చేయాలని కోరారు. నన్నెంత ఘనంగా సన్మానించిన సహ ఉద్యోగులకు యూనియన్ నాయకులకు అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకు ంటున్నానని వీరందరికీ ఎంతో కృతజ్ఞతగా తెలియజేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

సూర్య
శనివారం 01 ఫిబ్రవరి, 2025

# జిల్లా లో పెండింగ్ కేసులను పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప జనవరి31 సూర్య న్యూస్:** జిల్లాలోని పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని లా ఆఫీసర్స్,రెవెన్యూ అధికారుల ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు జిల్లా స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్లో పెండింగ్ కేసులపై లా ఆఫీసర్స్ తో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,లా ఆఫీసర్స్,ఆర్డీవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తాహసిల్దార్ల స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసుల వెంటనే సమీక్ష చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. కేసులకు సంబంధించి పూర్తి ప్రణాళికలు సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా లా ఆఫీసర్స్ తో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. ప్రతినెల చివరి శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కడప ప్రభుత్వ ప్లీడర్ శివశంకర్ రెడ్డి, ప్రొద్దుటూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ పవన్ కుమార్ రెడ్డి, బద్వేల్ అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ సూర్యనారాయణ రెడ్డి, మైదుకూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ నరసింహ శర్మ, బద్వేల్ ఆర్టీవో చంద్రమోహన్, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం మహిళలు





**రుద్రవరం జనవరి 31 సూర్య న్యూస్** ఆర్యవైశ్యుల ఇలవేల్పైన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు రుద్రవరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి వేద పండితులు రామదుగు కౌసి విశ్వనాథ శర్మ, జగన్ శర్మ ల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. మొదట అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అంతరం అమ్మవారిని అలంకరించి దూప దీప నైవేద్యాలతో అర్చన మరియు మంగళ హారతి నిర్వహించారు. పూజ అంతరం గణపతి హెూమం, నవగ్రహ హెూమం మరియు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం అమ్మవారి పల్లకి గ్రామోత్సవం నిర్వహించి తదుపరి కుంకుమార్చన మహా మంగళ హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చొలవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ళ నరసింహయ్య, సంఘం పెద్దలు లింగం వెంకట రంగనాయకులు, కమిటీ సభ్యులు సత్యనారాయణ, మురళీకృష్ణ, గోవిందరాజులు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, సురేష్, శ్రీనివాసులు, రమణ, మోహన్ కృష్ణ, కృష్ణమూర్తి, రాజేష్ కుమార్, లక్ష్మీనరసయ్య, యువజన సంఘం నుండి భరత్, వెంకీ, మహేష్, సురేంద్ర, రంజిత్, పవన్, శ్రీనివాసులు, గురు, యశ్వంత్ కృష్ణ, సురేంద్రబాబు, నవీన్, మణికంఠ, ప్రహ్లాద, శివ మరియు ఆర్యవైశ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోవూరులో వైసిపికి భారీ షాక్, ఇది వి.పి.ఆర్ మార్క్

## తుస్సుమన్న "ప్రసన్న" విప్ అస్త్రం

**వైసిపి వీడి టిడిపి బాట పట్టిన బుచ్చి పట్టణ కన్వీనర్ టంగుటూరు మల్లారెడ్డి**

**కండువా మార్చేసిన 10 వ వార్డు కౌన్సిలర్ టివి మల్లారెడ్డి**

**టిడిపి నేతల టచ్లో మరో ముగ్గురు కౌన్సిలర్లు**

**నిరాశ, నిస్పృహలో మాజీ ఎమ్మెల్యే ప్రసన్న శిబిరం**

**నెల్లూరు/ కోవూరు జనవరి 31 సూర్య న్యూస్** బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతి వైస్ చైర్మన్ ఎన్నిక మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డికి పరాభవాన్ని మిగల్చనుంది. విప్ జారీ చేసి వైస్ చైర్మన్ పదవి కైవసం చేసుకోవాలని ప్రసన్న కన్న కలలు భగ్నమయ్యాయి.





బుచ్చి పట్టణ వైసిపి కౌన్సిలర్లు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి జై కొడుతూ సైకిల్ ఎక్కేస్తున్నారు. బుచ్చి నగర పంచాయతిలో జరగనున్న వైస్ చైర్మన్ ఉప ఎన్నికలో నిన్నటి దాకా అభ్యర్థిని బరిలో దింపుతానని ప్రగాల్భాలు పలికిన ప్రసన్న యిప్పుడు అంతర్మథనంలో పడ్డారు. వైసిపి కౌన్సిలర్ల వలసలు చూసాక నిన్నటి దాకా విప్ జారీ పై హడాహుడి చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్న శిబిరం డీలా పడి పోయింది. వైసిపి సీనియర్ నాయకులు ఇప్పగుంట మల్లారెడ్డి నేతృత్వంలో 10 వార్డు కౌన్సిలర్ బెళుం మల్లారెడ్డితో పాటు బుచ్చి మండల వైసిపి కన్వీనర్ టంగుటూరు మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ నాయకులు చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కంఠం నరసింహులు, ఆర్కే రవి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నియంతృత్వ ధోరణిని నిరసిస్తూ తాము టిడిపి బాట పట్టామన్నారు. వేమిరెడ్డి దంపతుల నాయకత్వంలో బుచ్చిరెడ్డి పాళెం అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# లంచం 5 వేలు ఇస్తేనే... డెత్ సర్టిఫికెట్ ఇస్తానని సెక్రటరీ డిమాండ్...?

**ఒక నిరుపేద రైతు రఘురాం రెడ్డి కుటుంబం ఆవేదన**

**పురుగుల మందు డబ్బాతో రైతు కుటుంబం సచివాలయం ముందు ధర్నా**

**రైతు కుటుంబం అంటే లెక్క లేకుండా ప్రవర్తించిన సచివాలయ సెక్రెటరీ**

**పెనుకొండ జనవరి 31 సూర్య న్యూస్ :** గ్రామ సచివాలయం ముందు పురుగుల మందు బాటిల్ తో ధర్నా చేస్తున్న బాధిత








కుటుంబ సభ్యులు,డెత్ సర్టిఫికెట్ ఇవ్వలేదంటూ గ్రామ సచివాలయం ముందు బాధ్యత కుటుంబం ఆత్మహత్యా యత్నం మూడు నెలలుగా మానసిక క్షోభ కు గురయ్యాం,బాధితులు ఆవేదనతో పెనుకొండ మండలం మావటూరు గ్రామంలో రైతు కుటుంబ సభ్యులు ఆవేదన, ఒక వైపు రైతు కుమారుడు అనివార్య కారణాల వల్ల కుమారుడు సుధాకర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. మరోవైపు మరణ ధ్రువపత్రం కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర మానసిక క్షోభ కు గురిచేసి చివరకు యావత్తు కుటుంబం ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన ఇదీ. బాధితుడు రైతు రఘురామిరెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని మావుటూరు గ్రామంలో గత నవంబర్ నెలలో కుమారుడు సుధాకర్ రెడ్డి,ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, సుధాకర్ రెడ్డి డెత్ సర్టిఫికెట్ కోసం మూడు నెలలుగా గ్రామ సచివాలయం చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నానని మీడియా ముందు ఆపోయాడు అయితే గ్రామ సచివాలయం పంచాయతీ సెక్రెటరీ శ్రీరాములు అప్పటినుంచి డెత్ సర్టిఫికెట్ ఇవ్వకుండా , ఆస్తమా పేషెంట్ అయిన నన్ను ప్రతిరోజు సచివాలయం దగ్గరికి తిప్పించుకుంటూ, తీవ్ర మనస్థాపానికి గురి చేశాడన్నారు. నన్ను పలు విధాలుగా వెక్కిరిస్తూ హేళన చేస్తూ చిన్న చూపుగా మాట్లాడుతూ వచ్చాడన్నారు . ఈ విషయాన్ని పెనుకొండ ఎంపీడీవో ఆఫీసుకు ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది. అప్పటినుంచి ఇంకా ఎక్కువగా మీరు ఎంపీడీవో ఆఫీస్ కి కంప్లైంట్ చేస్తారా, వెళ్లి ఆయన దగ్గరే సర్టిఫికెట్ ఇప్పించుకోండి ఎంపీడీవో అంటే భయమా, ఆయన నన్ను ఏమీ చేయలేడు అదీ చూస్తా మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి,. మీరు ఎన్ని చోట్ల తిరిగినా కూడా నా దగ్గరికి రావాల్సిందే నాకు 5000 రూపాయలు డబ్బులు ఇస్తేనే నేను మీకు సర్టిఫికెట్ ఇస్తా లేకపోతే మీరు మీ ఇష్టం వచ్చింది చేసుకోండి అని ఇష్టానుసారంగా నానా బూతులతో తిడుతూ మమ్మల్ని మానసిక క్షోభకు గురి చేస్తూ మా జీవితాలతో ఆడుకుంటున్నాడని రైతు రంగారెడ్డి వాపోయాడు. మాకు డెత్ సర్టిఫికెట్ ఇస్తే మా కుమారుడు బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకోవలసి ఉందని, ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళు జనవరి 20వ తారీకు లోపు డెత్ సర్టిఫికెట్ ఇస్తే డబ్బులు వస్తాయి లేకపోతే రావుఅని చెప్పినారని ఆవేదన వెళ్లి వచ్చాడు. ఆ ఇన్సూరెన్స్ డబ్బులు కూడా రాకుండా పోవడానికి పంచాయతీ కార్యదర్శి కారణమన్నారు. మాకు ఉన్న ఒక కుమారుడు చనిపోయి బాధలో ఉంటే ఇతను అంతకన్నా ఎక్కువగా మమ్మల్ని బాధిస్తున్నాడు ఇతనికి ప్రజలన్న అధికారులు అన్న మర్యాద లేదన్నారు. కావున మా కుటుంబ సభ్యులందరూ కలిసి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నా మన్నారు.

**డబ్బులు డిమాండ్ చేయలేదు**
**పంచాయతీ కార్యదర్శి శ్రీ రాములు...**

రఘురామిరెడ్డి వద్ద తాను డబ్బులు డిమాండ్ చేయలేదని, వారిని ఎలాంటి ఇబ్బందులు కు గురి చేయలేదని పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు తెలిపారు. మూడు రోజుల్లో సర్టిఫికెట్ ఇస్తానని తెలియజేశానన్నారు రాజకీయం వల్ల ఇలా రాద్ధాంతం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలు రూపొందించాలి :కలెక్టర్



**కోనసీమ బ్యూరో జనవరి 31సూర్య న్యూస్ :** కోనసీమ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలని కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ సూచించారు. సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడారు. నవీనీకరణ చేపట్టిన సర్వే ప్రతిపాదనలు కాంపోనెంట్ వారిగా విద్యార్థులు దామాషా ప్రతిపదికన రూపొందించాలని కలెక్టర్ అన్నారు. ఆయన శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. సర్వే నివేదికలలో స్పష్టత కొరబడిందన్నారు.

# అక్రమ కట్టడాలపై చర్యలేవి..!

**తాడిగడప డొంక రోడ్డులో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు..?**

**అనుమతులు లేకుండా అంతస్తుల నిర్మాణం..!**



**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 31 సూర్య న్యూస్** జిల్లా లోని తాడిగడప డొంక రోడ్డులో ఇష్టారాజ్యంగా అనుమతులు లేకుండా అంతస్తులు చోద్యం చూస్తున్న అధికారులు, ఇక్కడ ఒక కట్టడానికి ప్రభుత్వం నుండి అప్రూవల్ కి 13 లక్షల నుండి 17 లక్షల వరకు చలానా రూపేణా ప్రభుత్వానికి కట్టవలసి ఉంటుంది. అలాంటిది ఏమి లేకుండా అధికారులకు చేతులు తడిపి వ్యవహారాన్ని చక్కబెడుతున్నారని జగ మెరిగిన సత్యం. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు. అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోకపోవడం వలన మరి కొంతమంది వీళ్లను ఆదర్శంగా తీసుకొని మరికొన్ని అక్రమ నిర్మాణాలకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారిని సంప్రదించగా, నోటీసులు ఇచ్చామని తదుపరి చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు. కానీ అక్రమ కట్టడాలు ఆగడం లేదు...

# డిపో ట్రాఫిక్ ఇంచార్జ్ ను సన్మానించిన ఎన్ఎంయు యూనిటీ అసోసియేషన్ సభ్యులు



**హిందూపురం జనవరి31సూర్య న్యూస్** స్థానిక హిందూపురం ఆర్టీసీ డిపో ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. ఆర్ నాయక్ ను శుక్రవారం సన్మానించిన హిందూపురం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ యూనిటీ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారెడ్డి, డిపో అధ్యక్షుల రంగనాథ్, డిపో చైర్మన్ కిరణ్ కుమార్, డిపో కార్యదర్శి వెంకటేష్, డిపో కోశాధికారి రవిచంద్ర ,డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్, డిపో ట్రెజర్ రవిచంద్ర, గ్యారేజీ ప్రెసిడెంట్ రాంప్రసాద్ ,గ్యారేజ్ సెక్రెటరీ రవికుమార్, ఎల్ ఎన్ టి రెడ్డి, టీఎస్ నాథ్, నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంయు అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఎంకు ఘన సన్మానం



**హిందూపురం జనవరి 31 సూర్య న్యూస్** స్థానిక హిందూపురం డిపో నందు నూతనంగా ఎన్నిక కాబడిన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కమిటీ శుక్రవారం డిపో మేనేజర్ తో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి ఆధ్వర్యంలో డిపో మేనేజర్ ని కలవడం జరిగినది. డిపో అధ్యక్షులుగా రంగనాథ్ , చైర్మన్గా కిరణ్ కుమార్ , డిపో సెక్రటరీగా వెంకటేష్ ,డిపో ట్రెజరర్ గా రవిచంద్ర , డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాబా ఫక్రుద్దీన్ ,గ్యారేజ్ అధ్యక్షులుగా రాంప్రసాద్ , గ్యారేజ్ సెక్రటరీగా రవికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిపో కమిటీ సభ్యులు ఉద్యోగులు తదితరులు హాజరయ్యారు.

# లింగ నిర్ధారణ పరీక్షలను బహిరంగపరచడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమే

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి.సుజాత**

**నెల్లూరు జనవరి 31 సూర్య న్యూస్** లింగ నిర్ధారణ పరీక్షలను బహిరంగపరచడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి.సుజాత అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు కొరకు జిల్లా స్థాయి సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి యం హెచ్ ఓ మాట్లాడుతూ పిసి పి ఎన్ డి టి చట్టం (ప్రీ–కాన్సెప్షన్ మరియు ప్రీ–నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ ) ప్రధాన లక్ష్యం లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టడం మరియు భ్రూణహత్యలను తగ్గించడమేనని అన్నారు. పురుషులు, మహిళల నిష్పత్తిని సమతుల్యం చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో లింగ నిష్పత్తి ప్రతి 1000 బాలుర కు 1011 బాలికలు ఉన్నారని, రాష్ట్ర%శీ%లో జిల్లా నాల్గవ స్థానంలో ఉన్నదన్నారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు



చట్టానికి లోబడి తమ స్కానింగ్ కేంద్రాలు నిర్వహించుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లోను లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని, చట్ట నియమనిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా త్వరలో జిల్లాలో స్కానింగ్ సెంటర్ లపై ఆకస్మికంగా "డెకోయ్ ఆపరేషన్" లు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డా.సర్దార్ సుల్తానా, డా.సి హెచ్ కిరణ్, అనాటమీ అస్సిస్టెంట్ ప్రొఫెసర్ స్వర్ణ రెడ్డి, డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.ఎల్ దయాకర్, ఎన్ జి ఓలు జి. కవితరెడ్డి, ఐ. శ్రీనివాసరావు, కె. కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మహాన్ రియల్టర్ కార్యాలయం ప్రారంభం

**ప్రొద్దుటూరు జనవరి 31 సూర్య న్యూస్** మహాన్ రియల్టర్ డైరెక్టర్లు ఇరగంరెడ్డి అనుదీప్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, పాతకోట శ్రీనివాసులు రెడ్డి సంస్థ బ్రాంచ్ ఆఫీసు ను శు



క్రవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని ఎఫ్ 4 నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగళూరు లో తాము ఇప్పటికే 5 అపార్ట్మెంట్ ప్రాజెక్టులను పూర్తి చేశామని, ప్రస్తుతం వైట్ ఫీల్డ్ నందు 6వ ప్రాజెక్టు ను లాంచ్ చేస్తున్నామని ఇక్కడ స్క్వేర్ ఫీట్ ?5999/- కే మార్చి వరకు అందుబాటులో వుందని వివరించారు. అమెనిటీస్ వాల్యూ తొలగించి ఈ ధరకు అందిస్తున్నామని తెలిపారు. కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపుని చ్చారు. ఎవరైనా ప్రొద్దుటూరు ప్రజలకు ఆసక్తి వున్న తమ ప్రొద్దుటూరు ఆఫీసులో సంప్రదిస్తే ఫ్రీ సైట్ విజిట్ విత్ వెహికల్ అండ్ ఫుడ్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలో ప్రొద్దుటూరు లో కూడా ప్రాజెక్ట్ లాంచ్ చేయనున్నామని వివరించారు. మరిన్ని వివరాలకు 8333082809 నెంబర్ ను సంప్రదిమచాలని సూచించారు. ఈ సందర్భంగా బ్రాంచి ఆఫీసును టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, టిడిపి నాయకులు బచ్చల వీరప్రతాప్, సినీ హబ్ అధినేత బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు బ్రాంచ్ మేనేజర్ ఇరగం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రామచంద్రారెడ్డి, జయరామి రెడ్డి, ఎల్ సి పి కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## బెల్జియం వేపర్స్ కో దుకాణాన్ని ఎమ్మెల్యే నంద్యాల
# వరదరాజులరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

**ప్రొద్దుటూరు జనవరి 31 సూర్య న్యూస్** స్థానిక బెల్జియం వేపర్స్ కో ఫ్రాంచైజీ నిర్వాహకులు చంద్ర సుమంత్, కృష్ణ రేవంత్ శుక్రవారం స్థానిక టిబి రోడ్డు లో



నూతనంగా ఏర్పాటు చేసిన బెల్జియం వేపర్స్ కో దుకాణాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరా జులరెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులతో లభ్యమయ్యే వేఫర్స్ వెరైటీ లను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ కె.సి.ఎంటర్ ప్రైజెస్ తరపున తాము ప్రొద్దుటూరు లో ఈ బెల్జియం వేపర్స్ కో దుకాణాన్ని ఏర్పాటు చేశామని, ఇండియా వరకు ముంబై ఈ కంపెనీ హెడ్ క్వార్టర్స్ అని తెలిపారు. ప్రొద్దుటూరు వాసులకు వేపర్స్ ఈ రకమైన ఫ్లేవర్ ను తామే పరిచయం చేయబోతున్నట్లు వివరించారు. ప్రొద్దుటూరు ప్రజలు ఈ నూతన చాక్లెట్ ఫ్లేవర్ ను ఆస్వాదించాలని తెలిపారు.

## పబ్లిక్ ప్లేస్ లో షాపుల పేరుతో ఆక్రందన
# రోడ్డుకు అడ్డంగా మారిన వైనం..!



**రైల్వే కోడూరు జనవరి 31 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు చర్చి సమీపంలో పాత బజార్ బల్లవీధిలో రోడ్డు వేయడానికి ప్రయత్నిస్తున్న కాంట్రాక్టర్లను పంచాయతీ వాళ్ళని రేకుల షెడ్డు బంకు నిర్వాహకులు అడ్డుకోవడంతో అభివృద్ధి పనులను స్థానిక కాంట్రాక్టర్ వాయిదా వేయడం జరిగింది స్థానిక సమాచారం మేరకు పబ్లిక్ పంచాయతీ స్థలంగా రేకుల షెడ్డు స్థలం స్థానిక పంచాయతీకి చెందిందని రైల్వే కోడూర్ ప్రజానీకం తెలుపుతున్నారు.

## ఇరువురి మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన
# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

**ప్రొద్దుటూరు జనవరి 31 సూర్య న్యూస్** గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఇరువురి మృతదేహాలకు అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు



రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా వారు వెంటనే స్పందించిశుక్రవారం సాయంత్రం 5:00లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు.ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావుఫౌండేషన్ ప్రెసిడెంట్ అహ్మద్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ మునెంద్ర,నరసింహ,గౌస్ బాషా, నరేంద్ర మరియు కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్, రమేష్, సురేష్, ప్రసన్న కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ అశరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.

# శ్రీహరి మెడికల్ స్టోర్ ప్రారంభం

**ప్రొద్దుటూరు జనవరి 31 న్యూస్** సూర్య వంశీ, వెంకటేష్, మేనేజర్ జగదీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక హోమస్పేటలో విశాల్ మార్ట్ ఎదురుగా ఏర్పాటు చేసిన




శ్రీహరి మెడికల్ షాప్ ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వారిరువురిని షాప్ నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా షాప్ ఓనర్లు, మేనేజర్ మాట్లాడుతూ తాము ఇదివరకే తిరుపతిలో 2 బ్రాంచీ లు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం ప్రొద్దుటూరు లో 3వ బ్రాంచీ ఏర్పాటు చేశామని వివరించారు. తమ వద్ద అన్ని రకాల మందులు అందుబాటులో వున్నాయని, 20 కిలోమీటర్ల లోపు వున్న వారికి ఫ్రీ హోం డెలివరీ సౌకర్యం ఉందని, తమ షాప్ 24 గంటల పాటు అందుబాటులో వుంటుందని వివరించారు. తమ వద్ద లేని మందులను అయినా 24 గంటల లోపు అందిస్తామని తెలిపారు. కావున ప్రొద్దుటూరు, పట్టణ పరిసర ప్రాంతాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# తబ్లిగ్ జమాత్ ఇస్తిమా కు విపిఆర్ ఫౌండేషన్ 25 లక్షల ఆర్థిక సహాయం

### ఇస్తిమా ఏర్పాట్ల పై ముస్లిం మతపెద్దలతో సమీక్ష నిర్వహించిన వేమిరెడ్డి దంపతులు

**కొడవలూరు జనవరి 31 సూర్య న్యూస్**








ఇస్తిమా పేరిట జరిగే ఇస్లామిక్ శాంతి సభలు కోవూరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించడం చాలా ఆనందంగా వుందన్నారు వేమిరెడ్డి దంపతులు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసి కొడవలూరు మండలం చంద్రశేఖర పురం వద్ద తబ్లిగ్ జమాత్ నిర్వహించే రాష్ట్ర స్థాయి ఇస్తిమా గ్రౌండ్ ను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి సందర్శించారు. ఫిబ్రవరి 22, 23 తేదీలలో రెండు రోజుల పాటు జరిగే ఇస్తిమా సందర్భంగా ఏర్పాట్ల పై ముస్లిం మత పెద్దలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు రెండు లక్షల మంది హాజరయ్యే ఇస్తిమాకు ప్రభుత్వ పరంగా తాగునీరు, శానిటేషన్, విద్యుత్, రవాణా తదితర సౌకర్యాల కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇస్తిమా నిర్వహణకు 25 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇస్తిమా విజయవంతం చేసేందుకు పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలని వేమిరెడ్డి దంపతులు కోరారు. ఫిబ్రవరి 22, 23 తేదీలలో రెండు రోజులపాటు ఇస్తిమా నిర్వహణకు సంబంధించి ఏ అవసరమొచ్చినా తనను సంప్రదించాలని కోరారు. అనంతరం రాష్ట వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతుల సహాయ సహకారాలు ముస్లిం పెద్దల పక్షాన ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయురారోగ్యాలతో వుండాలని ముస్లిం మతపెద్దలు వేమిరెడ్డి దంపతులకు ఆశీర్వచనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి జాకీర్ షరీఫ్,మైనారిటీ నాయకులు నన్నే సాహెబ్ లతో పాటు పలువురు కొడవలూరు మండల టిడిపి నాయకులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## పి ఎస్ యు రాష్ట్ర మహాసభలు
# జయప్రదం చేయండి

**: రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు**

**ధర్మవరం జనవరి 31 సూర్య న్యూస్** పట్టణంలో ఫిబ్రవరి 25,26 వ తేదీలలో జరుగు ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర మూడో మహసభలు జయప్రదం చేయాలని ధర్మవరం



పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో కరపత్రాలువిడుదల చేయడం జరిగింది. అనంతరం పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ,పిజీ ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు సంబందించి పెండింగ్లో వున్న 3580 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్స్ను విడుదల చేయాలనీ జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని కోరారు కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడీలను అరికట్టాలని ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.అలాగే సూపర్ సిక్స్ లో భాగమైన తల్లికివందనం వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్చేశారు.ఈ హాసభలలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చింది భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా పిఎస్ యు జాతీయ కార్యదర్శి మహమ్మద్ షఫి ఉల్లా హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యు పట్టణ అధ్యక్షులు నందకిషోర్.గునవరణ్.సాయి.భాస్కర్.కిరణ్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబులవారివారి పల్లి మండల ముగిసిన
# సభ్య సమావేశం సమావేశం

**ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు అరవ శ్రీధర్**

**మండలం పరిధిలోని సమస్యలను గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

**రైల్వే కోడూరు జనవరి 31సూర్య న్యూస్** పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని సర్పంచులను, ఎంపీటీసీలను ఇతర నాయకులను కోరడం జరిగింది మండల సమావేశంలో






మండల స్థాయి అధికారులకు తెలుపుతూ మండల పరిషత్ నిధులతో పనులు పూర్తి చేయాలని మండల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ మండలంలోని పలు సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యేకు తెలిపారు.ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ మండలంలో సమస్యలు తనకు అన్నీ తెలుసు అని వాటిని మండల పరిషత్,జడ్పీటీసీ,పంచాయతీ నిధుల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు.ఓబులవారి పల్లి మండలంలో అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని మండల ప్రభుత్వ విప్,శాసనసభ్యులు అరవ శ్రీధర్ ప్రజా ప్రతినిధులను ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లక్ష్మీ నరసయ్య, ఎంపీపీ చీరల నాగమ్మ, గౌరీ శంకర్ రాజు, ఎంపీడీవో మల్రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ పంచాయతీరాజ్ డి ఈ బాల నరసింహులు సర్పంచుల సంఘం అధ్యక్షుడు పోలి పాపిరెడ్డి మండల స్థాయి అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాబోయే మున్సిపల్ చైర్మన్ కు
# గజమాలతో ఘన సన్మానం



**హిందూపురం జనవరి 31 సూర్య న్యూస్** ఈనెల 3వ తేదిన జరిగే హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో విజయం సాధించబోయే 6వ వార్డు టిడిపి కౌన్సిలర్ డి ఈ రమేష్ ను గజ పూల మాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్న లేపాక్షి దేవాలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్, ఈ సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ విజయానికి మద్దతు పలికే మెజార్టీ కౌన్సిలర్ సభ్యులను పెనుగొండ ప్రాంతంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో మకాము వేశారు, ఇప్పటికే టిడిపి కౌన్సిలర్ డి ఈ రమేష్ మున్సిపల్ చైర్మన్ పీఠం అధిరోహిస్తున్నారని ప్రచారం ఊపందుకుంది, ఈ నేపథ్యంలో ముందస్తుగానే లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ డి ఈ రమేష్ ను కలిసి గజమాలతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# బడి ఈడు పిల్లలు బడిల్లోనే ఉండాలి

**హిందూపురం జనవరి 31సూర్య న్యూస్** బడి ఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండాలని మాజీ ప్రభుత్వ న్యాయవాది సుదర్శన్, న్యాయవాదులు కళావతి, సంతోషి కుమారి పేర్కొన్నారు. శు



క్రవారం స్థానిక బాలికా సదనంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల విద్యాభివృద్ధి కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ చక్కగా చదువుకోవాలన్నారు. 14 సంవత్సరాల వరకు భారత రాజ్యాంగం సైతం నిర్బంధ విద్యను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్య నేర్చుకోవడం వల్ల సమాజంలో ప్రత్యేక గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని బాగా చదువుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. తల్లితండ్రులు తమకు ఎన్ని కష్టాలు ఉన్నా పిల్లల విద్యాభ్యాసం పట్ల నిర్లక్ష్యం చేయకుండా విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ పనుల్లోకి పంపకుండా పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. భాగంగా విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలికాసదనం ఇంచార్జ్ రహమతీయ, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ శారద తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి ధ్యేయం కూటమి ప్రభుత్వం లక్ష్యం

**పెనుకొండలో నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించి స్వయంగా బస్సును నడిపిన మంత్రి సవిత**


**వైసిపి పార్టీ చేసిన అరాచకాలకు మరో 144 సంవత్సరాలైనా మోక్షం లభించదు..పార్టీ ఉనికి కోసమే వైసిపి నాయకులు ఆరోపణలు**


**పెనుకొండ జనవరి 31 సూర్య న్యూస్**

వైసిపి పార్టీ చేసిన అరాచకాలకు మరో 144 సంవత్సరాలైనా వెలుగు బస్సులను మొత్తం 85 బస్సులను ప్రారంభించామని మంత్రి సవితమ్మ తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి అన్ని నియోజకవర్గంలో బస్సు సౌకర్యం ఆరోగ్యంతో వైకాపా సర్కారు చెలగాటం ఆడిందని మంత్రి సవితమ్మ ఆరోపించారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన అరాచకాలు, దాడులు అన్ని ఇన్ని కాదని,144 సంవత్సరాలకు









మోక్షం లభించదని మంత్రి సవితమ్మ వైసిపి పార్టీపై మండిపడ్డారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నందు మూడు నూతన బస్సులు ప్రారంభించిన మంత్రి సవిత , అనంతరం ఆర్టీసీ బస్సును నడిపిన మంత్రి సవిత,ఈ సందర్భంగా మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, సత్య సాయి జిల్లాలో లగ్జరీ,ఎక్స్ప్రెస్ అల్ట్రా పల్లె కల్పించడం అయినది .పుట్టపర్తి నుంచి శ్రీశైలం మరియు ధర్మవరం నుంచి చెన్నై పుట్టపర్తి మీదుగా తిరుపతికి నూతన బస్సులో ప్రవేశపెట్టామని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ డిపో నుండి కర్నూలు మరియు బెంగళూరు నగరం నూతన ఎక్స్ప్రెస్ బస్సులు కూడా ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో కొత్త రోడ్లు వేయకుండా, గుంతలు పూడ్చకుండా ప్రయాణికుల ఒకసారి జరిగే మహా కుంభమేళలో జగన్ మోహన్ రెడ్డి, మరియు వైసీపీ నాయకులు , పోయి గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసిన ఆ పార్టీ చేసిన అరాచకాలు కు మోక్షం మరో 144 సంవత్సరాలైనా మోక్షం లభించదని వైసిపి నాయకుల పై మంత్రి సవిత మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## 30వ డివిజన్ నక్క గోపాల్ నగర్ నందు దోమలపై
# దండయాత్ర కార్యక్రమం

**నెల్లూరు జనవరి 31 సూర్య న్యూస్** నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం 30వ





డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఆషిక్ అలీఖాన్ ఆధ్వర్యంలో 30వ డివిజన్ నక్కగోపాల్ నగర్ నందు దోమల పై దండయాత్ర కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు ఆయిల్ బాల్స్ , సైడ్ డ్రైన్లలో స్ప్రేయర్ మిషన్స్ ద్వారా కిరోసిన్ స్ప్రే , బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. ఈ సందర్భంగా 30 డివిజన్ ఇంచార్జ్ ఆషిక్ అలీ ఖాన్ మాట్లాడుతూ"డివిజన్ నందు ఉన్న అన్ని ఏరియా లో దోమల బెడదా లేకుండా చర్యలు చేపట్టాలి అని శానిటేషన్ సిబ్బందిని కోరారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆలోచించే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని రూరల్ ప్రజలకు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టం వచ్చినా నిలబడే ఏకైక నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ని కొనిఆడారు. శ్రీధర్ రెడ్డి సహకారంతో ప్రజా సమస్యలపై ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా 30 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కలిసి పనిచేస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు మాటలాడుతూ నెల్లూరు రూరల్ ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య పై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దోమలపై దండయాత్ర అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా దోమల బెడధను అంతమందించే విధంగా నిర్వహించడం ఎంతో సంతోషమని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ 8 ఇంచార్జ్ మన్నేపల్లి రఘు ,మాజీ ఏ ఎం సి- చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్ రాజక కార్పొరేషన్ ఎక్స చైర్మన్ యనదయ్య , పోలీస్ కాలనీ ఇంచార్జ్ దోమరాజు ఓబుల్ రాజు, శ్రామిక నగర్ ఇంచార్జ్ జమీర్ భాయ్, డాక్టర్ చంద్ర, చాణిక్యపురి ఇన్చార్జ్ మహేష్ నాయుడు, నక్క గోపాల్ నగర్ ఇంచార్జ్ సయ్యద్ హాఫీజ్ హుస్సేన్,తెలుగుదేశం పార్టీ నాయకులు , సారధి, షేక్ మస్తాన్ వలి ,రసూల్ భాషా , విజయ్ రెడ్డి,శేషయ్య, పెంచలయ్య, ఖాసీం భాయ్ , మున్వర్ భాయ్, సుబ్బరాయుడు, కూకాటి వేణు యాదవ్ , తురక కృష్ణ, తురక ఆనందరావు, సుబ్బరాజు, సుబ్బారావు, అజయ్, చందు, గడుపతి ప్రసాద్ నాయుడు, స్వాగత్ సురేష్, మేడికొండ అంకయ్య నాయుడు, గంగాధర్ నాయుడు, కొండూరు శివ నారాయణ రాజు, షేక్ అబ్దుల్లా, రాముడు,లక్ష్మణ్, ఢిల్లీ, వినోద్, సతీష్, జానీ భాష, బత్తల శ్రీనివాసులు, జనసేన పార్టీ కృష్ణ పెన్న ప్రాంతీయ రీజినల్ కోఆర్డినేటర్ నాగరత్నం యాదవ్ 30వ డివిజన్ జనసేన వార్డ్ ఇన్చార్జి షేక్ కరీం,ఇందిరా, హసీనా, హరీష్.భారతీయ జనతా పార్టీ నాయకులు , వెంకట్రావు , తోట సుబ్బారావు, వేణు గోపాల్, సచివాలయం సిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.


## ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ నాయకులు
# సహకరించాలి

**గోపాలపురం జనవరి 31 సూర్య న్యూస్:** ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికలకు రాజకీయ పార్టీలు నాయకులు సహకరించా లని మండల తాసిల్దార్ కే అజయ్ బాబు సూచించారు. శుక్రవారం మండల కార్యాలయంలో వివిధ రాజకీయ నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికల విధివిధానాల గూర్చి, ఓటర్ల వివరాలను గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అజయ్ బాబు మాట్లాడుతూ గోపాలపురం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు మూడు పోలింగ్ కేంద్రాల్లో 1779 మొత్తం ఓట్లు ఉన్నట్లు తెలిపారు. మొదటి పోలింగ్ బూత్259జిల్లా పరిషత్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ పురుషులు 421, స్త్రీలు278, మొత్తం699, జిల్లా పరిషత్ హై స్కూల్ రెండవ బూత్ 260 లో స్త్రీలు275, పురుషులు,425, మొత్తం 700, మూడవ బూత్ 261 జేబీ స్కూల్ లో స్త్రీలు131,పురుషులు 249 మొత్తం ఓట్లు,380, నేటి వరకు తప్పులు సవరణ ఫారం 7 లో 7 గురు, ఫారమ్ 8లో 25, ఫారం 18 లో5 ఓటర్లు నమోదు చేసుకొనుటకు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు కూడా అమలులో ఉందని, ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27న జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, టిడిపి నాయకులు యువిడి ప్రసాద్, వైఎస్ఆర్ సిపి నాయకులు జీవి శ్రీనివాస్, ఎలక్షన్ డి టి. పివి సాంబశివరావు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ కె నల్లరాజు, వీఆర్వోలు వీఆర్ఏలు ఎలక్షన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి

**ఎమ్మెల్యే ముప్పిడి,మద్దిపాటి**

**గోపాలపురం జనవరి 31 సూర్య న్యూస్** విద్యార్థునుల ఉజ్వల భవిష్యత్తుకు, దిశానిర్దేశం కోసం కృషిచేసిన ప్రిన్సిపాల్ ఉమాదేవి అని పలువురు కొనియాడారు. శుక్రవారం డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తాళ్లూరి ఉమాదేవి పదవీ విరమణ సత్కార మహోత్స వం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు లు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులకు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ గా అనేక విశిష్ట సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉమాదేవి నిండు నూరేళ్లు, శాంతియుతంగా ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. గోపాలపురం బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రెండున్నర సంవత్సరాలపాటు బాలికలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో విశేష సేవలు అందించారు. విద్యార్థుల విద్య అభ్యున్నతి ధ్యేయంగా, ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా వారి అభివృద్ధి చేయంగా, పరితపిస్తూ మట్టిలో మాణిక్యాలుగా రూపుదిద్దేందుకు విద్యారంగంలో అలుపెరుగని సేవలు అందించాలన కొనియాడారు. రెండున్నర సంవత్సరాల కాలంలోపని చేసి విద్యాలయం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా మీరు చేసిన కృషి అభినందనీయం.విద్యాలయం చుట్టూ మొక్కలతో పచ్చదనం, సిమెంట్ రోడ్లు మీ కృషికి ఫలితం.విశ్రాంత సమయంలో మరింత మంది విద్యార్థులకు తమ యొక్క సేవలను అందించాలని సూచించారు. సహోద్యోగులు బంధుమిత్రులు శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురు రాజకీయ నాయకు

# మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

**-చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శాస్త్రోక్తంగా వేద పండితుల ఆశీర్వచనాలతో ప్రత్యేక పూజలు**

**ఎమ్మెల్యే పులివర్తి నానికి లభించిన అపూర్వ ఆదరణతో ఆనంద నిలయంగా మారిన ఆలయ ప్రాంగణం**

**చిన్నగొట్టిగల్లు జనవరి 31 సూర్య న్యూస్:** మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు.శుక్రవారం చిన్నగొట్టిగల్లు ఆర్యవైశ్యుల ఆరాధ దైవంగా ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాల వేడుకల్లో ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నానికి వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభాలతో స్వాగతం పలికారు.శాస్త్రోక్తంగా ఆశీర్వచనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను ఆయనకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఆర్య వైశ్యులు నా మీద చూపెట్టిన ఆధారాభిమానాలను నేను ఎప్పటికి మరువలేనన్నారు.తమ నాయకత్వాన్ని బలపరచడానికి ఆర్యవైశ్యులు తన వెన్నంటి ఉన్నారని, అలాంటి ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం అహర్నిషలుగా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఆర్యవైశ్యులకు అందిస్తానని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల సంఘం అధ్యక్షుడు జనార్దన్ శెట్టి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం ఆర్య వైశ్యులు శక్తివంచన లేకుండా కృషి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తినానికి





ఆర్యవైశ్యులు అండగా ఉంటూ అన్ని వేళలా సహాయ సహకారాలు అందించేలా తోడ్పాటును అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మండల్ క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ. మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ముత్తంప్రభాకర్ .చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి కొట్టే సుజాత జనసేన మండల ఇన్చార్జి అధ్యక్షుడు అర్జున మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి ఆర్ వి రమణారెడ్డి. గూం.తాటి మురళి మునిస్వామి నాయుడు రవి రెడ్డి సహదేవ రెడ్డి అనంత చంద్రశేఖర్ సుబ్రమణ్యం గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం మల్లికార్జున రెడ్డి నీటి సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి ఉల్లగడ్డ శ్రీనివాసులు మైనారిటీ నాయకులు చోటా మస్తాన్ హైదర్ వల్లి చిట్టిబాబు నాయుడు కాకి రమణ వెంకి కిషోర్ రెడ్డప్ప గ్రామ కమిటీ అధ్యక్షుడు ముని రామయ్య కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విడవలూరు మండలానికి 66 యూనిట్లు
# సబ్సిడీ రుణాలు

**విడవలూరు జనవరి 31 సూర్య న్యూస్** విడవలూరు మండలానికి వివిధ బ్యాంకుల ద్వారా 66 యూనిట్లు సబ్సిడీ రుణాలు కేటాయించినట్లు విడవలూరు ఎంపీడీవో నగేష్ కుమారి



చెప్పారు. ఆమె శుక్రవారం నాడు సూర్య వెలుగు న్యూస్ తో మాట్లాడారు. ఆన్లైన్ అప్లికేషన్ ప్రాసెస్ జరుగుతుందని ఆసక్తిగల యువతీ యువకులు నెట్ సెంటర్ ద్వారా గాని సచివాలయం ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వావిళ్ళ బ్యాంకు ద్వారా 10 యూనిట్లు వచ్చాయన్నారు. దీనిలో ఎస్సీలకు మూడు, బీసీలకు నాలుగు, కాపులకు ఒకటి, ఈ డబుల్ ఎస్ కు రెండు, ఊటుకూరు బ్యాంకు ద్వారా 17 యూనిట్లు వచ్చాయన్నారు. వీటిలో ఎస్సీలకు ఏడు, బీసీలకు ఏడు, కాపులకు ఒకటి, ఈడబ్ల్యూఎస్ కు రెండు, విడవలూరు బ్యాంక్ ద్వారా 15 యూనిట్లు వచ్చాయన్నారు. ఎస్సీలకు నాలుగు, బీసీలకు 8, కాపులకు ఒకటి, ఈ డబుల్ ఎస్ కు రెండు, రామతీర్థం బ్యాంకు ద్వారా 16 యూనిట్లు వచ్చాయన్నారు. వాటిలో ఎస్సీలకు 6, బీసీలకు ఏడు, కాపులకు ఒకటి, ఈడబ్ల్యూఎస్ కి రెండు, ఐసిఐసిఐ దంపూర్ బ్యాంకు ద్వారా 8 యూనిట్లు వచ్చాయన్నారు. వాటిలో ఎస్సీలకు నాలుగు, బీసీలకు నాలుగు కేటాయించినట్లు ఆమె చెప్పారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్వ్యూ ల తేదీలను త్వరలో తెలియజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నూతన కమిటీకి శుభాకాంక్షలు
# తెలియజేసిన ఎమ్మెల్యే

**గన్నవరం జనవరి 31సూర్య న్యూస్.** బాపులపాడు మండలం లో హనుమాన్ జంక్షన్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ప్రార్థన మందిరంలో శుక్రవారంనాడు చతుర్థ ఆలయ



నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు, యార్లగడ్డ వెంకట్రావు విచ్చేసిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా బొమ్మిశెట్టి రామారావు, ఉపాధ్యక్షులుగా వెత్సా వెంకటేశ్వరరావు, సభ్యులుగా తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు వెంకట్రావు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని
# విజయవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జనవరి 31 సూర్య న్యూస్** స్థిరమైన అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శుక్రవారం







కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అంతర్జాతీయ సహకార సంవత్సరంలో చేపట్టాల్సిన అంశాలపై సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, పర్యావరణ అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఐక్యరాజ్య సమితి అధికారికంగా 2025 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం గా (ఐవైసి) సహకార సంస్థ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే నినాదంతో నెలవారి లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఈ మేరకు జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఐవైసీ స్టేట్ అపెక్స్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం స్థిరమైన అభివృద్ధిని నడిపించడంలో, గ్లోబల్ సవాళ్ళను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలకమైన పాత్రను పోషిస్తాయన్నారు. జనవరి మాసంలో సహకార విలువలను స్వీకరించే సంవత్సరంగా ప్రారంభిస్తూ అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సహకార క్యాలెండర్ ప్రకారం నెలకు ఒక నినాదంతో అంతర్జాతీయ సహకార ముఖ్య అంశాలు, లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, వాతావరణ చర్యలు, తదితర ఏడు సిద్ధాంతాలతో సత్వరమైన, సమ్మిళిత అభివృద్ధి, ఉత్పత్తులు, సేవల సమృద్ధిని సాధించడమే సహకార సంఘాల లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఇందుకు పశుసంవర్ధకం, వ్యవసాయం, పంచాయతీరాజ్, మత్స్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, సహకార బ్యాంకులు, జిల్లా పరిషత్, సివిల్ సప్లైస్ తదితర శాఖలు సహకర సంఘాల అభివృద్ధికి దోహదపడేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం కోపరేటివ్ సొసైటీ బ్యాంకు ద్వారా ఐదు మంది రైతులకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు చొప్పున పంట రుణాలు చెక్కులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు.

# పౌర హక్కుల పై అవగాహన సదస్సు

**దుత్తలూరు జనవరి 31 సూర్య న్యూస్** పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి తమ హక్కులను కాపాడుకోవాలని నర్రవాడ ఎస్సీ వసతి గృహ వార్డెన్ రామ్మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తెడ్డుపాడు ఎస్సీ కాలనీలో పౌరహక్కులపై కాలనీ



వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పౌరునికి తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ గౌరవంగా జీవించేందుకు రాజ్యాంగం రక్షణ కల్పించిందన్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రక్షణ కల్పించిందన్నారు. పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండి ప్రతి ఒక్కరు తమ హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సయ్యద్ గులాం , వీఆర్వో నవీన్, మరియు స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఫీజు పోరు: -కాకాణి

**నెల్లూరు జనవరి 31సూర్య న్యూస్** ఫిబ్రవరి 5న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న "వైయస్సార్సీపీ ఫీజు పోరు" పోస్టర్ ను వైకాపా జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించిన మాజీమంత్రి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "వైయస్సార్సీపీ ఫీజు పోరు" కార్యక్రమం తలపెట్టామని, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలి అని డిమాండ్ చేశారు. విద్యా దీవెన, వసతి దీవేనకు సంబంధించి 2900 కోట్ల రూపాయల బకాయిలు తక్షణమే విడుదల చేసి, విద్యార్థులను ఆదుకోవాలి అని అన్నారు.ఫీజులు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఫీజులు కట్టే స్తోమత లేక విద్యార్థులు చదువుకు దూరమై మనోవేదనకు







గురవుతున్నారు అని చెప్పారు.ఫీజు బకాయిలు చెల్లించేదాకా సర్టిఫికెట్స్ ఇవ్వమని కాలేజీ యాజమాన్యం విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయి అని తెలిపారు.ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో హాల్ టికెట్లు విద్యా సంస్థల యాజమాన్యాలు నిరాకరిస్తున్నరన్నరు. .ఫీజు బకాయిలు చెల్లించలేక చదువుకు దూరమవుతున్నామన్న ఆందోళనతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న రాని చెప్పారు. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చేందుకే ఫిబ్రవరి 5న కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు శ్రీకారం చుట్టాం మని చెప్పారు. మహనీయుడు డా??బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 10 గంటలకు నివాళూలర్పించి, అక్కడ నుండి ర్యాలీగా కలెక్టరేట్ కు వెళ్లి, వినతి పత్రం అందజేస్తామన్నారు ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లితండ్రులు పోరుబాటలో స్వచ్ఛందంగా పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగాల నాయకుడు అశ్విత్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముగ్గురు యువకుల దుర్మరణం తో
# అర్తమూరు లో విషాదం

**పెయింటింగ్ వర్క్ చేయడాని కి బందరు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం**

**తోటమూల వద్ద బైపాస్ రోడ్ లో బైక్ పై వస్తున్న ముగ్గురు యువకులను ఢీకొన్న లారీ**

**ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి ఒకరు మార్గమధ్యంలో మృతి**

**మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్**

**పెడన జనవరి 31 సూర్య న్యూస్** పెయింటింగ్ పని కోసం మచిలీపట్నానికి వెళ్లి పని ముగించుకుని ఇంటికి తిరిగి మోటార్ బైక్ పై వస్తుండగా పెడన బైపాస్ రోడ్ లో





తోటమూల దగ్గర ఎదురుగా వస్తున్న లారీ మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా ,ఒకరు ఆస్పత్రికి తీసుకెళు ్తుండగా మృతి చెందారు. ఈ ప్రమాదం గురువారం రాత్రి 7:30 గంటలకు పెడన దగ్గర తోట మూల బైపాస్ రోడ్డులో చోటు చేసుకుంది. బంటుమిల్లి మండలం అర్తమూరు దళితవాడకు చెందిన బాపట్ల విజయ్, పాలపర్తి శాంతరాజు, పీతల అజయ్ చంద్రపాల్, ప్రతిరోజు పెయింటింగ్ పని కోసం మచిలీపట్నానికి వెళ్లి వస్తూ ఉండేవారు. గురువారం పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరగటంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ముగ్గురు యువకులు ఒకేసారి చనిపోవడంతో ఆయా కుటుంబ సభ్యులు విషాదం లో మునిగిపోయారు. గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన ప్రాంతానికి పెడన పోలీసులువెంటనే చేరుకుని మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం బందరు లోనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు.శుక్రవారం సాయంత్రం ప్రభుత్వా సుపత్రిలోపోస్టుమార్టం చేసి మృతదేహాలను వారి బంధువులకి అప్పగించారు. బందరు ప్రభుత్వ ఆసుపత్రినుండి ముగ్గురు యువకుల పార్థివ దేహాలను అర్తమూరు దళితవాడకు తీసుకువచ్చారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల పార్థివ దేహాలను స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సందర్శించి నివాళులర్పించారు. ఆయా కుటుంబాలకు ఓదార్పులు నిచ్చి ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని ,అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు తెలిపారు. చేతికి అంది వచ్చిన కుమారులు చనిపోవడంతో సర్వం కోల్పోయామని ఆ తల్లిదండ్రుల కన్నీటి రోదనలు విని చూపరులు కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో ఉన్న ప్రజలు కూడా విషాదం లో మునిగిపోయారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ముగ్గురు యువకుల పార్థివధ్యాహాలను సందర్శించి నివాళులర్పించారు.

### గవర్నమెంట్ హాస్పిటల్ లో పిచ్చి మొక్కలు
# ముళ్ళ పొదలు తొలగింపు

**యాడికి జనవరి 31 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని కోన రోడ్డులో గల గవర్నమెంట్ హాస్పిటల్ లో తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్






రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో సర్పంచ్ పందు అనురాధ, ఈవో అశ్వర్థ నాయుడు యాడికి ప్రభుత్వ ఆసుపత్రి ముళ్ళ కంపలతో నిండి ఉండడంతో ఆసుపత్రిని జెసిబి సాయంతో ముళ్ళ కంపలు, పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, దడియాల ఆదినారాయణ, తాంద్ర విక్రం, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి, డాక్టర్ పరమేష్, హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనాన్ని నిర్మూలించండి

**పామిడి తాసిల్దార్ శ్రీధర్ మూర్తి**

**పామిడి జనవరి 31 సూర్య న్యూస్** మండలం పరిదిలో ఎద్దులపల్లి గ్రామం ఎస్సీ ఎస్టీ కాలనీ పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం తాసిల్దార్ శ్రీధర్ మూర్తి



ఎంపీడీవో తేజోశ్న సాకే గోవింద్ పలువురు అధికారులు మాట్లాడుతూ పౌర హక్కులు అంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ద్వారా అంటరానితన" నిర్మూలన కారణంగా ఒక వ్యక్తికి లభించే ఏదైనా హక్కు 1955 భారతదేశ వ్యవస్థలో అంటరానితనం ఎక్కువ ప్రలాభంలో ఉన్నందువలన ఆర్టికల్ 17 ప్రకారం 1955 సంవత్సరంలో దేశమంత పౌర హక్కులు కల్పించడానికి ఏ నిర్ణయం తీసుకోబడింది. ఎస్సీ ఎస్టీల పైన జరుగుతున్న అన్యాయాలపైన కుల వివక్షత చూపిస్తూ అంటరానివాళ్ళగా చూస్తున్నందువలన దేశంలో నెలకు ఒక రోజైనా అధికారుల సమక్షంలో జరగాలని భారత ప్రభుత్వం అమలు చేసింది ఈ వివక్షతను ఎస్సీ ఎస్టీల పైన దాడులను ఎన్ని జీవోలు వచ్చినా అరికట్టలు లేక కాబోతున్నాం కాబట్టి ప్రతి నెల నెలాఖరులో సివిల్ రైట్స్ ప్రోగ్రాం జరిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులతో అధికారతో ఇది ప్రభుత్వ అధికారుల చేత పౌరుహక్కుల దినోత్సవం గా జరుపుకోవాలని ఈ యొక్క దినం రోజున డైరెక్ట్ గా అధికారం మీ ముందుంటారు కాబట్టే నిర్భయంగా మీకు జరుగుతున్న అన్యాయాల గురించి మీకున్న సమస్యల పైన డైరెక్ట్ గా మీరు అర్జీ రూపంలో తెలియపరచొచ్చు ఈ యొక్క సేవను ప్రతి ఒక్కరూఉపయోగించుకోవాలని కోరడమైనది ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీవో తేజస్నా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోడరింగ్ కమిటీ మెంబర్ రెవిన్యూ అధికారులు ఎద్దులపల్లి గ్రామం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తడికిలచేనుపల్లెలో ఉచితపశువైద్య శిబిరం

**చిన్న గొట్టిగల్లు 31 సూర్య న్యూస్** యర్రావారిపాలెం మండలం కొట్టాకడపల్లెపంచాయతీ తడికిలచేనుపల్లె లో ప్రభుత్వసహకారం తో మండల డాక్టర్ కృష్ణకాంత్ ఆధ్వర్యంలో పశు



వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడుతూ యర్రావారి పాలెం మండలం లో ప్రజలు ఎక్కువగా పాడిపరిశ్రమ పై ఆధారపడి జీవిస్తున్నారు కాబట్టి పశు వులకు వచ్చు వ్యాధులు వాటికి తీసుకోవలసిన జాగ్రత్త ల పై అవగాహనకల్పిస్తూ పాడిరైతుల కు ప్రభుత్వం ఇచ్చే ఉచిత మందుల ను సరఫరా చేశారు. ప్రభుత్వం పాడి రైతులకోసం ఎన్నో మంచి పథకాలు ప్రవేశపెడుతున్నదని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కోటకాడపల్లి సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ మునికుమార్, మండలం లోని పలువురు వెటర్నరీ అసిస్టెంట్ లు గ్రామప్రజలు పాడిరైతులు పాల్గొన్నారు.

# జగన్ ఆర్థో హాస్పిటల్ ప్రారంభోత్సవం

**నంద్యాల జనవరి 31 సూర్య న్యూస్**









పట్టణంలోని పద్మావతి నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన జగన్ ఆర్థో ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి ,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆసుపత్రి యాజమాన్యం సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి , శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గతంలో కీలకమైన ఆర్థోపెడిక్ సర్జరీలకు మెరుగైన చికిత్స కోసం, సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు నంద్యాల జిల్లా కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో ఆర్థోపెడిక్ సేవలు ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఈ ఆసుపత్రి పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేసారు. అత్యంత ఖరీదైన ఆర్థోపెడిక్ వైద్య సేవలను తక్కువ ధరలో నంద్యాల ప్రజలకు అందిస్తున్న యువ డాక్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు ఆసుపత్రి యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయతిగా మిక్కిలింపేట

**కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖచే ప్రశంశా పత్రం అందుకున్న సర్పంచ్**

**ఉత్తమ సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్ రెడ్డి గారిని సన్మానించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతులు**

**కొడవలూరు జనవరి 31 సూర్య న్యూస్** కొడవలూరు మండలం మిక్కిలింపేట సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామ సర్పంచ్ గ్రామాభివృద్ధికి



పాటు పడాలని కోరారు వేమిరెడ్డి దంపతులు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో ప్రత్యేక శ్రద్ధ చూపి జాతీయ స్థాయిలో ఉత్తమ సర్పంచ్ గా ప్రశంసలందుకున్న కొడవలూరు మండలం మిక్కిలింపేట సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్ రెడ్డి ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హులకు చేర్చడంలో గ్రామ సర్పంచులు చొరవ చూపాలన్నారు. గ్రామాలలో ప్రజలకు సురక్షిత తాగునీటి సదుపాయాలతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె సూచించారు

### మహాశివరాత్రిబ్రహ్మోత్సవాలకు
# ముమ్మరంగా ఏర్పాట్లు

**ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం... ఆర్డీ వో విశ్వనాథ్**

**మహానంది జనవరి 31 సూర్య న్యూస్** మహానం దిలో జరగబోవు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల కు ఆర్డిఓ కార్యాల యం లో కో ఆర్డినేషన్న మీక్ష సమావేశం నిర్వహించా రు.. మహాశివరాత్రి బ్ర హ్మోత్సవాల ఏర్పాట్ల పై మహానంది దేవస్థానం



అధికారులతో నంద్యాల ఆర్డి ఓ కార్యాలయంలో కో - ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ఆర్డిఓ విశ్వనాథ్ తెలిపారు. నంద్యాల ఆర్డి ఓ కార్యాలయంలో మహానంది దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నల్లగాలువ .శ్రీనివాసరెడ్డి, ఏఈఓ వై .మధు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వలసలకు పోవద్దు ఉపాధి హామీ
# పనికి రండి..!

**ఏపీడి అల్లిపీరన్**

**సి.బెళగల్ జనవరి 31 సూర్య న్యూస్** సిబెళగల్ మండలంలో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఉదయం 8.30 గంటలకు ఎమ్మిగనూరు



క్లస్టర్ ఏపిడి అల్లి పిరన్ మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎవరు కూడా వలసలకు గ్రామాలు విడిచి పోవద్దని ప్రతి గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్నాయని . కొలతల ప్రకారం పని చేస్తే 300 రూపాయల కూలి వస్తుందని, 50 మంది కలిసి ఒక శ్రమశక్తి సంఘముగా ఏర్పడి , అందులోనే ఒక మేటి ని ఏర్పాటు చేసుకోవాలి. ప్రతిరోజు పనిచేసే దగ్గర హాజరు విషయంలో. చాలా మార్పులు వచ్చాయని. పనికి వచ్చిన వారికి మాత్రమే హాజరు వేసే విధంగా మార్పులు వచ్చాయని . కాబట్టి అందరూ పనులకు రావాలని తెలియజేశారు,. తర్వాత ఇదే గ్రామంలో గ్రామంలో అర్లవాగు వంక దగ్గర జరుగుతున్న పంట కాలువ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రామన్న, జేఈ రంగస్వామి, ఉపాధి హామీ మేటీలు, ఆర్టికల్చర్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ శ్రీ కట్టమీద గంగమ్మ తల్లి దేవాలయం శిఖర కలశం మరియు
# ధ్వద స్తంభ ప్రతిష్ట మహోత్సవం ఆహ్వానం

**ఆలయ ధర్మకర్త సామకోటి సహదేవరెడ్డి కుటుంబ సభ్యులు**


**చిన్నగొట్టిగల్లు 30 సూర్య న్యూస్** చిన్న గొట్టిగల్లు మండలం చినగేపల్లి గ్రామంలో నూతనంగా వెలసిన శ్రీ శ్రీ కట్టమీద గంగమ్మ తల్లి దేవాలయం శిఖర కలశం మరియు ధ్వజ స్తంభ




ప్రతిష్టము జరుగుతుందని ఆలయ ధర్మకర్త సామకోటి సహదేవరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా శనివారం పూజా కార్యక్రమాలు ఉత్తరా యణం మాఘ మాసం మరియు మీన లగ్నం నందు ఉదయం 9:15 నిమిషాలకు కుంభ జల సంప్రోక్షణ కార్యక్ర మం నిర్వహించారు. అంతే కాకుండా సాయంత్రం వేద మంత్రో చరణ మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రదక్షణ అఖండ దీపారా ధన గణతంత్ర పూజ రక్షబంధనం సకల పూజ కార్యక్రమాలు హెూమాలు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అంతేకాకుండా ఆదివారం శిఖర కలశం మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం ఉదయం కుంభ జల సంప్రోక్షణ అమ్మవారి ప్రత్యేక అలంకరణ తో భక్తులకు దర్శన భాగ్యం తో పాటు తీర్థ ప్రసాదాలు అందజేస్తారు అని ఆలయ ధర్మకర్త సామకోటి సహదేవరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. కావున భక్తులు పాల్గొని అమ్మవారికి జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ కట్టమీద గంగమ్మ తల్లి యొక్క కృపా కటాక్షము పొందగలరని ఆయన తెలిపారు.

# మండలంలో సర్వసభ్య సమావేశం

**సి.బెళగల్ జనవరి 31 సూర్య న్యూస్** మండలంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన సమావేశం







నిర్వహించారు ఈ సమావేశంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొని సమీక్షించారు మండలంలోని ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులాల షెడ్లు మరియు సిసి రోడ్లు నిర్మించడానికి ఇసుక గ్రావెల్ తీసుకోవడానికి పర్మిషన్లు ఇవ్వాలని మినీ గోకులం షెడ్డు నిర్వాహకులు సిసి రోడ్ల నిర్వాహకులు తెలిపారు మండలంలోని నది తీర గ్రామాలు కొత్తకోట సింగవరం పల్దొడ్డి ఈర్లదిన్నె గ్రామాలలో ఇసుక రీచ్ లు అందుబాటులో ఉన్నాయి అని అధికారులు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాణమ్మ, మండల తహసిల్దార్ పి పురుషోత్తముడు ఉపాధి హామీ పథకం ఏపీ డి అలిపిర్,మండల సూపర్డెంట్ శ్రీనివాసులు ,మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి ,పంచాయతీరాజ్ ఏఈ ప్రకాష్, ఏఈ గోనే నాయక్ ,పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్, అగ్రికల్చర్ ఏవో మల్లేష్ కుమార్ ,ఏపిఎం రమేష్ ,ఏపీఓ రామన్న, ఉపాధి హామీ జే ఈ రంగస్వామి, ఎంఈఓ జ్యోతి, సి.బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి గ్రామాల మరియు మండలములోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

### అక్కడికక్కడే ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**మదనపల్లె జనవరి31సూర్య న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మండలంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి



చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డాడు. ఇందుకు సంబంధించి మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకట రమణ తెలిపిన వివరాల మేరకు... మదనపల్లె మండలం, కొత్తవారిపల్లి పంచాయతీ, రెడ్డివారిపల్లె సమీపంలోని గుండావారిపల్లె వద్ద వెళ్లే నాలుగు లైన్ల జాతీయ రహదారి బ్రిడ్జి కింద, లారీ బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తంబళ్లపల్లి నియోజకవర్గంలోని కురబలకోట మండలం, ముదివేడు నడింపల్లికి చెందిన దంపతులు మనోహర్, విజయ ల కుమారుడు కార్తిక్ (16), సీటీఎం రెగంటి వారిపల్లెకు చెందిన సుబ్రహ్మణ్యం (30)లు మదనపల్లె మండలంలోని పోతబోలులో షామియానా ఇప్పుకుని సిటిఎంకు బైకులో బయలుదేరారు. మార్గమధ్యంలో వస్తుండగా ఐషర్ లారీ గుండావారిపల్లె బ్రిడ్జి వద్ద ఐషర్ లారీ ఢీ కొట్టి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కార్తీక్ అక్కడి కక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడ్డ సుబ్రహ్మణ్యంను 108 లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటన సమాచారం అందుకున్న సిఐ సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. లారీ డ్రైవర్ పారిపోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

### జిల్లా రిజిస్ట్రార్ శాఖ నుండి పంచాయతీ నిధులు

# అందక అవస్థలు..!

### అసలే ఎన్నికలు లేకపోవడంతో పంచాయతీకి ప్రజా ప్రతినిధుల లేక ఆర్థిక సంవత్సర ప్రత్యేక నిధులు నిల్


**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 31 సూర్య న్యూస్** జగ్గయ్యపేట మండలం లో చిల్లకల్లు,షేర్ మహమ్మద్ పేట గ్రామ పంచాయతీలు విభజన జరగడంతో సుమారు నాలుగు





సంవత్సరాల నుండి ఎన్నికలు లేవు.దీనితో నేటికి సర్పంచ్ మరియు ప్రజా ప్రతినిధులు లేరనే చెప్పుకోవచ్చు.ఇప్పటికి స్పెషల్ ఆఫీసర్ పరిపాలనే సాగుతుంది.దీని మూలానా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రత్యేక నిధులు సైతం గత కొన్ని సంవత్సరాలుగా లెవ్వనే చెప్పుకోవచ్చు.ఇంటి పన్నులే తప్పా ఇతర ప్రభుత్వ ఆదాయాలకు ఈ పంచాయతీలు దూరమైన్నాయనే స్థానిక ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. సందడిలో సడేమియా అన్నట్లు స్థానికంగా భూములు,స్థలాలు రిజిస్ట్రేషన్ కాబడిన చలానాల నగదును సైతం జిల్లా రిజిస్ట్రార్ శాఖ సుమారు 2023 సంవత్సరం నుండి ఈ పంచాయతీలకు ఇవ్వవలసిన లక్షలలో నగదును ఇవ్వడం లేదని తెలుస్తోంది.కనీసం దీని పై సంబంధిత జిల్లా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని ప్రజలు భావిస్తున్నారు.పారిశుద్ధ్య కార్మికులకు సైతం సుమారు ఐదు నుండి ఎన్నిమిది నెలల పాటు జీతాలు ఇవ్వలేదని తెలుస్తోంది.అసలే ఈ రెండు పంచాయతీలు జగ్గయ్యపేట పట్టణానికి ఆనుకొని హైవే పక్కనే ఉండటం,మేజర్ పంచాయతీలు అవ్వడం,ప్రజా ప్రతినిధులు,ఉన్నతాధికారుల తాకిడి,పలు ప్రభుత్వ పథకాలు మరియు మౌలిక సదుపాయాల అమలు కోసం పంచాయతీలు మెయింటనెన్స్ చేయాలంటే నిర్వహణ అధికారాలకు తలకు మించిన భారంగా మారిందని ప్రజల నుండి వాదనలు వినిపిస్తున్నాయి.కనీసం పంచాయతీల మెయింటెనెన్స్ సైతం అప్పులు తెచ్చి నిర్వహించే దౌర్భాగ్యమైన పరిస్థితులు నెలకొన్నాయి.పల్లెలు పట్టణానికి పట్టుకొమ్మలైతే మరి ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వ అధికారులు,జిల్లా కలెక్టర్,సంబంధిత జిల్లా అధికారులు ఏమి చేస్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదు.ఇప్పటికైన ఈ పంచాయతీలకు రావలసిన రిజిస్ట్రేషన్ తాలూకా నిధులను ప్రభుత్వ పెద్దలు ఇప్పించి ఈ పంచాయతీలను ఆదుకోవాలని ప్రజలు,మేధావులు ప్రభుత్వాని కోరుతున్నారు.దీనితో పాటుగా పలు ఆర్థిక సంవత్సరం యొక్క ప్రత్యేక నిధులను సైతం ప్రభుత్వం విడుదల చేసి ఇటువంటి పంచాయతీల అభివృద్ధికి అధికారులు పాటు పడాలని పలువురు ప్రజలు ప్రభుత్వాని కోరుతున్నారు.

# ఘనంగా వాసవి ఆత్మర్పణ దినోత్సవం

**పామిడి జనవరి 31సూర్య న్యూస్** పట్టణంలోని ఉన్నటువంటి వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహానికి



భక్తులు క్షిరాభిషేకం చేశారు. మహిళలు వాసవి సహస్రనామ పారాయణం పఠించారు. అష్టోత్తర శతనామవాలి కుంకుమార్చన చేశారు. ఈ సంవత్సరం అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి యం పి డి ఓ తెజోష్ణ, పంచాయతీ కార్యదర్శి గోపాల్ డీప్యూటీ డి ఈ ఓ శ్రీదేవి అమ్మవారి పల్లకి సేవలో పాల్గొని అమ్మవారిని స్వయంగా మోశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇల్లూరు ఉపేంద్ర, గౌరవ అధ్యక్షులు బి వి రత్నమయ్య, జిల్లా



సంఘం ఉపాధ్యక్షులు నారాయణ మూర్తి, ధర్మాకర్త కె. సాయిప్రకాష్, నల్లయ్య, శివరంగయ్య, రామమోహన్, సుధాకర్, మాతృ మండలి అధ్యక్షురాలు రాజేశ్వరి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కులాలకు తీరని ద్రోహం – మాజీ వైఎస్ఆర్సిపి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

### కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించింది

**నెల్లూరు జనవరి31 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించి, గౌడ్ సామాజిక వర్గానికి మద్యం దుకాణాల కేటాయింపుల్లో అవలంభిస్తున్న అనేక అక్రమ విధానాలపై గౌడ సంఘం ప్రతినిధులతో సమావేశమై, సుదీర్ఘంగా అనేక విషయాలు చర్చించి, నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి, ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు శుక్రవారం తన కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు మద్యం షాపుల కేటాయింపులో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న అక్రమ విధానాలతో గౌడ్ కులస్తులకు అన్యాయం జరుగుతుంది చెప్పారు.చంద్రబాబు ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత పదేపదే రాష్ట్రంలో 50శాతం రాయితీతో 10 శాతం షాపులు కల్లుగీత సొసైటీలకు కేటాయిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గీత కులాల పేరుతో ఫిబ్రవరి 5వ తేదీ లోపు ప్రభుత్వం కేటాయించిన ప్రాంతాలలో మద్యం షాపులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ గెజిట్ విడుదల చేశారు అని అయితే జిల్లాలోని మొత్తం మద్యం షాపులలో 10 శాతం అనగా 18 షాపులు గీత కులాలకు కేటాయించారు అని చెప్పారు.వ్యాపారం జరిగి ఆదాయం బాగా వచ్చే ప్రాంతాలలో కాకుండా, మారుమూల ప్రాంతాలలో గౌడ్ సామాజిక వర్గానికి మద్యం షాపులు కేటాయించడం అన్యాయం అని మండిపడ్డారు. వ్యాపారం జరిగే నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ఒకే ఒక్క మద్యం షాపు గీత కులాలకు కేటాయించి, నెల్లూరుకు కూత వేటు దూరంలో




ఉన్న సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గంలో ఒక్క షాపు కూడా కేటాయించకపోవడం గౌడు కులస్తులకు తీరని ద్రోహం చేయడం సరి కాదని అన్నారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గంలో 28 మద్యం షాపులలో గీత కులాలకు ఒక్క షాపు కూడా కేటాయించలేదు అని తెలిపారు.జనాభా ప్రాతిపదికన మద్యం షాపులు కేటాయించామన్న అధికారులు, వ్యాపారం జరగవని వదిలేసిన ప్రాంతాలలో గీత కులాలకు షాపులు కేటాయించారు అని చెప్పారు.గీత కులాలకు ఇచ్చిన షాపులను కూడా సబ్ కులాల వారీగా విభజించి, తీరని అన్యాయం చేస్తున్నారు. ఎమ్మెల్యేల కనుసన్నలలో ఎక్సైజ్ అధికారులు పనిచేయడం దురదృష్టకరం అని అన్నారు. గీత కులాల మద్యం షాపుల కేటాయింపులో ఎమ్మెల్యేల అనుమతి లేనిదే అధికారులు షాపు లైసెన్స్ కేటాయించడం లేద ని చెప్పారు.స్థానిక ఎమ్మెల్యేకు వాటాలు కేటాయిస్తే తప్ప, అనుమతులు వచ్చే పరిస్థితి లేదు.సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి, గౌడ్ కులస్తుల ఓట్లు దండుకొని, మద్యం షాపుల కేటాయింపులో



సర్వేపల్లి నియోజకవర్గానికి ఒక్క షాపు కూడా కేటాయించకపోవడం అన్యాయం అని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 3వ వంతు వాటా సోమిరెడ్డికి ఇస్తే తప్ప, షాపులు నడిపే పరిస్థితి లేకుండా పోయింది అని అగ్రహం వ్యక్తం చేశారు.గౌడ్ కులస్తులకు అన్యాయం జరుగుతున్నా.. వారు ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు.మండలాలను యూనిట్ గా తీసుకొని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన షాపులలో 10 శాతం గీత కులాలకు షాపులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు .గౌడ్ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయంపై గౌడ కులస్తుల తరపున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి, వారి కోసం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటుంది అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల

# బంద్ విజయవంతం

**హిందూపురం జనవరి 31సూర్య న్యూస్** అనంతపురం సోమలదొడ్డి దగ్గర ఉన్న నారాయణ బాయ్స్ హాస్టల్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న



టీ,చరణ్ మూడవ అంతస్తు నుంచి దూకి మరణించడం జరిగింది. ఈ విషయం పై శుక్రవారం బంద్ విజయ వంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు బాబావలి చంద్రశేఖర్ రెడ్డి కదిరిష్ చంద్రశేఖర్ రెడ్డి శివకుమార్ మరియు యువ నాయకులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి మరణం పై సమగ్రమైన విచారణ చేయాలని నారాయణ కళాశాలను సీజ్ చేయాలని మంత్రి నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని విద్యార్థులపై నారాయణ కళాశాలలో ఫీజుల వేధింపులు ఆపాలని గత వారం రోజుల నుంచి అనేక రూపాలలో పోరాటాలు జరుగుతున్న పోలీస్, విద్యాశాఖ అధికారులు నారాయణ కళాశాల సీజ్ కేసు నమోదు చేయడం సరికాదని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ సంఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేసి నారాయణ కళాశాలను సీజ్ చేయాలని అదేవిధంగా నారాయణ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు లిఖిత్, నరసింహమూర్తి, దివాకర్ రెడ్డి,సల్మాన్, సందీప్,పవన్, అఫ్రిద్, వెంకటేష్, ఇనాం, గోపి, నూర్, భరత్, ఆమెన్, నరేంద్ర,చరణ్,నితిన్, హరీష్,ముక్తదీర్, వలిసబ్, సాకీబ్,తదితరులు పాల్గొన్నారు.

### నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకుని

# విద్యార్థి చరణ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

**పామిడి జనవరి 31 సూర్య న్యూస్** నారాయణ విద్యాసంస్థ లో ఇంటర్ చదువుతున్నటువంటి చరన్ అనే విద్యార్థి మృతి జరిగి ఏడు రోజులు కావస్తున్న ఏమాత్రం




చర్యలు తీసుకోలేదని విద్యార్థి సంఘాలతో పాటు పలు సంఘాలు ధర్నాకు పిలుపునిచ్చారు అందులో భాగంగానే మండలం ఎద్దులపల్లి గ్రామంలో ఉన్నటువంటి రంగనాథ్ స్కూల్ విద్యాసంస్థల దగ్గరికి వెళ్లి హరిత దివ్యాంగుల సేవాసమితి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో నారాయణ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగం వివరించడమే గాక నిండు ప్రాణాలు పోతున్న నారాయణ సంస్థను అడిగే నాధుడే లేకుండా పోయారు ఇప్పటికైనా స్పందించి సంబంధిత అధికారులు నారాయణ కాలేజీ పై చర్యలు తీసుకొని విద్యార్థి చరణ్ కుటుంబానికి 20 లక్షల రూపాయలు సిరిసియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ కౌన్సిలర్ల మదిలో రగులుతున్న గ్రేటర్ చిచ్చు..!

### కొండపల్లి మున్సిపాలిటీ ద్వితీయ శ్రేణి నేతల్లో అంతర్మదనం..!...రాజకీయ నిరుద్యోగులుగా మారిపోతామనే ఆందోళన లో కౌన్సిలర్లు

### కౌన్సిలర్ కరిమికొండ శ్రీలక్ష్మి ప్రకటనతో అసంతృప్తి రాజకీయానికి ఆద్యం

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 31 సూర్య న్యూస్ :** మైలవరం అయ్యయ్యో జేబులో డబ్బులు పోయేనే అయ్యయ్యో ఆశించిన సీటు పాయనే ఇంచు మించు గా ఇప్పుడు ఇదే కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కౌన్సిలర్ల దయనీయ పరిస్థితి. ఐదేళ్ల పాటు ప్రతిపక్ష పాత్ర పోషించి నాటి అధికార వైసీపీ కబంద హస్తల్లో నలిగిపోయిన టీడీపీ కౌన్సిలర్ లకు ఇంకా మంచి రోజులు రాలేదనే భావనలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, కేసులు, దాడులు, అవమానాలు ఇలా ఎన్నో ఇబ్బందులు పడిన టీడీపీ శ్రేణులకు రాష్ట్రం లో కూటమి విజయం మరోసారి స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చిన అనుభూతి కలిగించింది. కానీ మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కౌన్సిలర్లకు మాత్రం ఇంకా బిగ్ రిలీఫ్ దొరకలేదనే చెప్పాలి. కూటమి పాలనలో ప్రజా ప్రతినిధులు గా ప్రజలకు మంచి పాలన అందించాలని ఒక మంచి సంకల్పం తో ఉన్న కొండపల్లి కౌన్సిలర్లకు నిరాశ నిస్పృహలు మిగిలే పరిస్థితి కనిపిస్తుంది. కొండపల్లి పురపాలక సంఘానికి మొట్ట మొదటి కౌన్సిలర్ గా, చైర్మన్ గా, వైస్ చైర్మన్ ఇలా అన్ని పదవులకు మొదటి ప్రజా ప్రతినిధిగా కొండపల్లి మున్సిపాలిటీ చరిత్ర లో నూతన అధ్యాయం లిఖించాలని బావించిన కౌన్సిలర్లకు భంగపాటు తప్పేలా కనిపించడం లేదు. రాష్ట్రంలోని కొన్ని మున్సిపాలిటీలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం కొండపల్లి మున్సిపాలిటీకి మాత్రం మోక్షం కలిగించలేదు. ఏళ్ల తరబడి కోర్టుల్లో నలుగుతూ తీరా చైర్మన్ ఎన్నిక సమయానికి కొండపల్లి ప్రస్తావన లేకపోవడం తో కొండపల్లి టీడీపీ కౌన్సిలర్ల నైరాస్యానికి కారణం అయింది. ప్రభుత్వం విడుదల చేసిన మున్సిపాలిటీల గెజిట్ లో కొండపల్లి పేరు లేకపోవడంతో ఇక పురపాలక సంఘం బోర్డు కొండపల్లి కోటలో సమాధి ఆయిపోయినట్లే అన్న భావనకు కౌన్సిలర్లు వచ్చేసారు.

**టీడీపీ కౌన్సిలర్ల మదిలో గ్రేటర్ చిచ్చు...** కూటమి ప్రభుత్వం



రాజధాని అమరావతి పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా రాజధాని ప్రాంతాన్ని మరింత విస్తరించి గ్రేటర్ అమరావతి గా మార్చేందుకు సమాలోచన లు చేస్తుంది. అందులో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ తో పాటు ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని గ్రామాలు దాదాపుగా గ్రేటర్ అమరావతిలో విలీనం చేసే దిశ గా అడుగులు వేస్తుంది. అందుకోసం ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇదే కనుక జరిగితే కొండపల్లి మున్సిపాలిటీ, పంచాయితీ వ్యవస్థ పాలక వర్గాలు రద్దు అయ్యే అవకాశం ఉంది. గ్రేటర్ అమరావతి లో విలీనం జరిగితే కార్పొరేషన్ గా రూపాంతం చెందడం తో పాటు కొండపల్లి కౌన్సిలర్ల స్థానం లో కార్పొరేటర్ వ్యవస్థ వచ్చే అవకాశం ఉంది.

**గ్రేటర్ అమరావతిలో రాజకీయ నిరుద్యోగులు...** కొండపల్లి మున్సిపాలిటీ పోయి గ్రేటర్ అమరావతి అయితే ప్రస్తుతం గెలిచిన కౌన్సిలర్ లు రాజకీయ నిరుద్యోగులు గా మిగిలిపోతామనే ఆందోళన కొందరి కౌన్సిలర్ల లో మొదలయింది. ఇదేళ్ల పాటు వైసీపీ ప్రభుత్వం తో పోరాడి, కేసులు పెట్టించుకొని సాధించుకున్న కౌన్సిలర్ హెూదాకు అర్థం లేకుండా పోతుందనే ఆందోళన ఉంది. ఐదేళ్లు గా పడిన కష్టానికి దక్కిన ప్రతి ఫలంగా బావిస్తున్న కౌన్సిలర్ హెూదా కాల గర్భంలో కలిసిపోతుందనే భావనతో కొందరు కౌన్సిలర్లు ఆవేదన చెందుతున్న పరిస్థితి ఉంది.

**స్వతంత్ర అభ్యర్థి రాజీనామా...!?** కొండపల్లి మున్సిపాలిటీ రాజకీయ చరిత్రలో చారిత్రక విజయం నమోదు చేసిన స్వతంత్ర అభ్యర్థి కరిమికొండ శ్రీలక్ష్మి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా విజయం సాధించిన కరిమికొండ శ్రీలక్ష్మి టిడిపి పాలకవర్గం ఏర్పాటుకు బాటలు వేసి సంచలనం సృష్టించారు.కాల క్రమేణా టీడీపీ తో జతకట్టి క్రియా శీలకంగా పని చేసి అధికార పార్టీ పై పెద్ద యుద్ధమే చేశారు. అయితే ప్రస్తుతం ఆమె రాజీనామా కు సిద్ధం అవుతున్నారు అనే ప్రచారం కొండపల్లి మున్సిపాలిటీ రాజకీయం లో చర్చనీయంశం గా మారింది. పాలకవర్గం లేకపోవడం, ఇతర రాజకీయ కారణాలు ఆమె అసంతృప్తి కి కారణంగా కనిపిస్తోంది. గ్రేటర్ అమరావతి జరిగితే రాజకీయ నిరుద్యోగులం అవుతామని బావిస్తున్న టీడీపీ శ్రేణులకు, ప్రజా ప్రతి నిధులకు కూటమి ప్రభుత్వం ఎలాంటి ప్రాధాన్యత ఇస్తుందో వేచి చూడాలి...

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఏపీ మార్క్ ఫెడ్ బోర్డు సమావేశంలో పాల్గొన్న

# డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి

**రైతుల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత**

**యూరియా కొరత అధికమిస్తాం**

**నంద్యాల టౌన్ జనవరి 31సూర్య న్యూస్** రాష్ట్రంలోని రైతులకు టిడిపి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి స్పష్టం చేశారు. శనివారం విజయవాడలో ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగారు






రాజు, డైరెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆధ్వర్యంలో బోర్డు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, పంట గిట్టుబాటు ధరలను ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంటలకు గిట్టుబాటు ధర అందిస్తున్నామని చెప్పారు. కంది పంట సాగుచేసే రైతన్నల కోసం నంద్యాల జిల్లా డోన్ నియోజక వర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. మార్కెట్ ధర కంటే మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు అధిక ధర ఇస్తున్నట్టు ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జొన్న, తదితర పంటలతో పాటు, మిల్లెట్స్ కు సైతం గిట్టుబాటు ధర, కొనుగోలు చేయాలన్న విషయాన్ని బోర్డు సమావేశంలో చర్చించామన్నారు. ఇదే సమయంలో రైతులు యూరియా కొరత విషయాన్ని బోర్డు సమావేశంలో చైర్మన్, ఎండి దృష్టికి తీసుకువెళ్ళి చర్చించామని తులసి రెడ్డి తెలిపారు. త్వరలో జిల్లా కేంద్రాలతో పాటు, అవసరం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమీప ప్రాంతాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తులసి రెడ్డి రైతులను కోరారు.

# వి.ఏ.ఓ లను వెంటనే నియమించాలి

**యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి**

**పత్తికొండ జనవరి 31సూర్య న్యూస్** పట్టణంలో పొదుపు మహిళల సమావేశం




నిర్వహించి వి.ఏ.ఓ లను నియమించాలి అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. పత్తికొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు పొదుపు మహిళలతో నిరసన ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని పొదుపు గ్రూపుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడిన %ఖ్యా.వీ, జ.జ%, లను సస్పెండ్ చేసి, గ్రామైక్య సంఘాల మీటింగ్ ను ఏర్పాటు చేసి మహిళల అభిప్రాయాలని సేకరించి వారి అభిప్రాయాన్ని తీర్మానం చేసి వి.ఏ.ఓ లను నియమించాలని, స్థానికంగా కొన్ని సంవత్సరాల నుంచి పొదుపు చేసుకుంటూ పొదుపు గ్రూపుల్లో ఉన్నటువంటి స్థానిక మహిళలను మాత్రమే వి.ఏ.ఓ లుగా నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా మెప్మా అధికారులు పొదుపు మహిళలతో సమగ్ర విచారణ జరిపించి నియమ నిబంధనల ప్రకారం విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ లుగా పొదుపు మహిళలను మాత్రమే నియమించాలనే నిబంధనలను తుంగలో తొక్కి అధికారులను తప్పుదోవ పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.లేని పక్షంలో మహిళా ఐక్య వేదిక మహిళల ఆత్మగౌరవ హక్కుల పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధా పొదుపు గ్రామైక్య సంఘాల లీడర్లు లలితా బాయి, కె.డి. లలిత, వరలక్ష్మి , మరియు పొదుపు మహిళలు వరలక్ష్మి,రేష్మ,రంగమ్మ, సుకన్య, ఆదిలక్ష్మి, ముంతాజ్ ,ఉరుకుందమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక డంపింగ్ యార్డ్ గా మారిన

# తహసీల్దార్ కార్యాలయం..!

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 31 సూర్య న్యూస్** జగ్గయ్యపేట పట్టణంలో ఉన్న మండల తహశీల్దార్ కార్యాలయం ఇసుక డంపింగ్ యార్డ్ గా మారింది.జగ్గయ్యపేట ప్రాంతం రాష్ట్ర సరిహద్దు



కావడంతో ఇసుక అక్రమ రవాణా అడ్డాగా మారుతుందని ప్రజలు తెలియజేస్తున్నారు.కాని దీనిని నివారించే మైనింగ్ మరియు గనుల శాఖ పట్టించుకోవడం లేకపోవడంతో అపఖ్యాతిని మూట కట్టుకుంటుంది. దీనితో రెవెన్యూ వారు ఇసుక అక్రమ రవాణాని నివారించడమే కాకుండా,అక్రమ ఇసుకను తహశీల్దార్ కార్యాలయానికి తరలించడంతో ఇసుక డంపింగ్ యార్డ్ గా మారిందనే వాదనలు వినిపిస్తున్నాయి.దీనితో విశాలమైన తహశీల్దార్ కార్యాలయం కాస్తా ఇరుకుగా మారుతుంది.ఇప్పటికైన ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకొని ఇసుకను తహశీల్దార్ కార్యాలయం నుండి తొలగించి,ప్రజలకు అసౌకర్యాని గురికాకుండా చూడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## వై.యస్.ఆర్ నగర్ 38వ వార్డు నందు ముమ్మరంగా డ్రైనేజి పనులు

**నంద్యాల జనవరి 31 సూర్య న్యూస్** 38వ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్,నంద్యాల జిల్లా ప్రధాన



కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్,ఆదేశాలతో 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి దీనికి సంబంధించి వార్డులో డ్రైనేజి పనిని నాణ్యతలను దగ్గరుండి పరిశీలించడం జరిగింది వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు తెలిపారు అలాగే 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ ప్రజలు నంద్యాల జిల్లా స్థానిక 38వ వార్డు వై.యస్. ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ ఇటీవల డ్రైనేజి పనిని భూమి పూజ చేశారు.భూమి పూజ చేసిన వారం రోజుల్లోనే వేగంగా డ్రైనేజి పనిని ప్రారంభించారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారం వచ్చిన కొద్ది రోజుల లోపే వార్డు నందు దాదాపు 2కోట్ల రూపాయలతో రోడ్లు మరియు డ్రైనేజి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు హర్షదగినయా విషయమని ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు డ్రైనేజి పనులని దగ్గర ఉండి పరిశీలించారు. న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అద్వర్యంలో వార్డు ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని వార్డు ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేశారు.

### దేవాలయ భూములు స్వాధీనం చేసుకోవాలని...

# హైకోర్టు ఉత్తర్వులు ఉన్న బెకాతులు చేస్తున్న అధికారులు

**ధర్మవరం జనవరి 31 సూర్య న్యూస్** జిల్లాలో కన్యాక్రాంతమవుతున్న భూములను కాపాడ్డానికి అర్చకులే కోర్టుకు వెళ్లి కోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చుకున్న దేవాదాయ శాఖ అధికారులు మాత్రం దేఖాతలు చేస్తూ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అనంతపురం జిల్లాలో విడపనకల్లు మండలంలో పాల్తూరు ఉండే బండ వీరభద్ర స్వామి దేవాలయానికి 36 ఎకరాల భూమి ఉంది. ఈ దేవాలయానికి వంశ పారంపరంగా ఐదు మంది అర్చకులు పూజలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో కేవలం నలుగురు మాత్రమే అర్చకులు పూజలు నిర్వహిస్తున్నారని 5 లక్షలు లోపల ఆదాయం ఉందని 43రిజిస్టర్ చేయడం జరిగింది. అందులో నలుగురు పేర్లే అర్చకులుగా చేర్చడం జరిగింది. దీనిపైన మరో కార్చకుడు హైకోర్టుకు వెళితే హైకోర్టు ఉత్తర్వులు కూడా బేకాతరు చేసే పరిస్థితి దేవాదాయ శాఖ అధికారులు నెలకొంది. అదేవిధంగా తొండపాడు రంగనాథ స్వామి దేవాలయ పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంది. ఇకపోతే సత్య సాయి జిల్లా తలుపుల మండలం గంజివారిపల్లి శ్రీ ఓబులేశ్వర స్వామి దేవాలయానికి 9%శీ%1 సర్వే నెంబర్లు లో 26 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని 1999లో ఎస్సీ కార్పొరేషన్ కి ఒక ఎకరా 15000 చొప్పున 66 ఎకరాలను తొమ్మిది లక్షల 90 వేలకు దేవాదాయ శాఖ అధికారులు అమ్మడం జరిగింది. ఇందులో ఎస్సీ కార్పొరేషన్ 7 లక్షల 90000 చెల్లించి. మిగతా సొమ్ము చెల్లించకుండా నిర్లక్ష్యం వహించింది. అయితే దీనిపైన దేవాలయ అర్చకుడు గంజివారిపల్లి శ్రీనివాసులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులు %షజూ అశీ% 10386/ 14389/2021లో రైట్ ఆర్డర్ 823 మరియు 867/2021, సి సి %అశీ% 1210/2022 లో తిరిగి దేవాలయ భూమిని ఎస్సీ కార్పొరేషన్ నుంచి వెనుక తీసుకోమని ఆర్డర్ ను చేసింది. ఆర్డర్ హైకోర్టు ఉత్తరుడు క్లోబడి 15/5/2023 లో




దేవాదాయ శాఖ అధికారులు సంబంధిత భూమిని వేలంవేగా సంవత్సరానికి మూడు లక్షల 5000 చొప్పున కౌలుదారులు వేలం పాఠం పాడారు. అందులో ప్రస్తుతం సంవత్సరానికి 10 నుండి 15 లక్షల ఆదాయం తీసుకుంటూ దేవాలయానికి చెల్లించాల్సిన వేలం డబ్బులను చెల్లించకుండా బేకాతర చేస్తున్నారు. మూడు సంవత్సరాలకు రావలసిన తొమ్మిది లక్షల 15 వేలకు ఎటువంటి డబ్బులు చెల్లించకుండా కౌలుదారులకే వత్తాసు పలుకుతూ అధికారులు ఎస్సీ కార్పొరేషన్కు చెల్లించాల్సిన రీఫండ్ ను చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలుస్తుంది. ప్రతిసారి అర్చకుడు అధికారుల పైన ఒత్తిడి తీసుకురావడంతో గ్రామస్తులతో కలిసి అర్చకనంపై రాజకీయ వత్తులు తీసుకొచ్చి కేసులు కూడా బనయించిన విషయం కూడా బహిర్గతమవుతుంది. ఇదే కాకుండా జన్యువారిపల్లి సర్పంచ్ మామిడికార్జున ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వైపు వెళ్లి ఈవో మరియు సర్పంచ్ తీవ్ర ఇబ్బందులకు గురించడం జరుగుతుంది అర్చకులను. హైకోర్టు ఉత్తర్వులను దేవుడన్నా దేవాదాయ శాఖ అధికారులకు భయము భక్తీ లేకుండా పోతుందని గ్రామస్తులు సైతం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2.దేవాదాయ శాఖ అధికారులకు లక్షల్లో మామూలు ఇస్తే ఏదైనా తిమ్మిని బమ్మి ని చేస్తారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో అర్చకులు ఇబ్బంది పెట్టడంలో దేవాదాయ శాఖ అధికారులుసిద్ధహస్తులుగా ఆరితేరారని చెప్పవచ్చు. అర్చకునికి తెలియకుండా దేవాదాయశాఖ అధికారులకు లక్షల్లో మామూలు మట్ట చెబితే ఏదైనా తిమ్మిని బొమ్మిని చేయడంలో ఘనులుగా మారిపోతున్నారు. ప్రభుత్వ పథకాలు ఏది మంజూరు చేయాలన్నా పర్సంటేజ్ రూపంలో ఖచ్చితంగా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అర్చకులు బోరును వినిపిస్తున్నాయి. దేవుని నమ్ముకుని భక్తులు దేవాలయానికి వచ్చి ముక్కులు తీర్చుకుంటే ఆ దేవునికే శఠగోపం పెట్టడంలో దేవాదాయ శాఖ అధికారులను మించిన మాయగాలు లేరని తెలుస్తోంది. ఇకపోతే అధికారులు ఎక్కడ ఉంటే అసిస్టెంట్లు అక్కడ ఆయనకు సపరేట్ చేయాల్సిన పరిస్థితి కూడా ఉంది. లేదంటే మీ యొక్క మాయ మరణం మా చేతిలో ఉంది అంటూ అర్చకులతో పాటు అసిస్టెంట్లు కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలుస్తోంది. 3.దేవాలయ భూములను వంశపారంపర్యంగా కాపాడు తున్న అర్చకులు పరిస్థితి ఏమిటి. దేవుని మాన్యం భూములను దేవాలయ అభివృద్ధి కోసం దాతలు ఇచ్చిన భూములను తరతరాలుగా భూములను కాపాడుకుంటూ అర్చక కుటుంబాలు ప్రస్తుతం ఆ భూముల పైన అర్చకులకు ఎటువంటి హక్కులు ఉండడం కానీ కల్పించడం కానీ లేదు. మరి తరతరాలుగా వంశపారంపరంగా భూములు కాపాడిన అర్చకుల కుటుంబాలకు పరిస్థితి ఏమిటి? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయ వ్యవస్థను దేవాలయ అన్ని నమ్ముకున్న అర్చకులను భూములను కాపాడడంలో ఎందుకు విఫలమవుతుందోనని ప్రశ్న అందరిలోనూ ఉత్పన్నమవుతోంది. రానున్న కాలంలో దేవాలయ భూములు ఉన్నత వర్గాల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. కోర్టు ఉత్తర్వులు ఉన్న భూములు కాపాడలేని దుస్థితి దేవాదాయ శాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు లేకుండా పోతుంది. రానున్న కాలంలో దేవాలయాల పరిస్థితి భూముల కాపాడాల్సిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజైన ప్రజల కోసం చెప్పాల్సిన అవసరం కూడా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

**పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ లక్ష్మిప్రియా**

**వేంపల్లె జనవరి 31 సూర్య న్యూస్:** కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ లక్ష్మిప్రియా



సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అలిరెడ్డిపల్లి గ్రామంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి సాధారణమైనదని, మైకో బ్యాక్టీరియం లేప్రే బ్యాక్టీరియా వల్ల కుష్టు వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ఈ వ్యాధిని ముందే గుర్తించి చికిత్స పొందితే నివారించవచ్చన్నారు. దీనికి సంబంధించి మందులు ప్రభుత్వ ఆసుపత్రి, ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. అలాగే హెల్త్ ఎడ్యుకేటర్ షఫిఉన్నిషా మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు, చెవులు, వీపు, యదపై బొడిపెలు, కనుబొమ్మ, కనురెప్ప వెంట్రుకలు రాలడం, ముక్కు దిబ్బడ, ముక్కు నుంచి రక్తం కారడం, కాళ్లు చేతుల్లో తిమ్మిర్లు, అరచేతి, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం తదితర అంశాలు ఈ వ్యాధి లక్షణాలుగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, నీటి సంఘం అధ్యక్షుడు పీరు సాహెబ్, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, అంకయ్య, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, టిడిపి నాయకుడు బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నడూ లేని భూకబ్జా సంస్కృతి తీసుకురావద్దు..!

**ఇసుక ,మట్టితో పాటు భూ కబ్జా కూడా ప్రారంభించిన స్థానిక నాయకులు...జగ్గిరెడ్డి**

**రావులపాలెం జనవరి 31సూర్య న్యూస్ :** ఎన్నడూ లేని భూగర్భ సంస్కృతి తీసుకురావద్దని మాజీ ఎమ్మెల్యే చి ర్ల జగ్గిరెడ్డి అన్నారు.రావులపాడు జంక్షన్ వద్ద ఉన్న మేడపాటి శ్రీనివాస





రెడ్డి సైట్ లో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. కొంతకాలం నుండి మేడపాటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆస్తి విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం 14 వారాలు విచారణలో ఉండగా, కొంతమంది టెంట్లు వేసి స్థలాన్ని ఆక్రమించడంతో, కొత్తపేట స్థానిక మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో సంఘటన స్థలానికి చేరుకుని వారిని అడగడంతో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రావులపాలెం సీఐ శేఖర్ బాబు, రూరల్ సీఐ విద్యాసాగర్, సిబ్బందితో వెళ్లి ఇరువురి మధ్య ఘర్షణ జరగకుండా వారిని చెదరగొట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిర్ల తో మాట్లాడారు. చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ మండపేట నుంచి కొంతమంది రౌడీలు కబ్జా చేసి ఆ సైట్లో గత నాలుగు రోజులగా ఉంటున్నారని వివరించారు.ఈ విషయం తెలుసుకుని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆ సైట్ దగ్గరికి వెళ్లి కబ్జా చేయడానికి వేసిన టెంట్లు గ్రీన్ మ్యాట్లు అన్ని తొలగించామన్నారు. కోర్టులో ఉన్న సివిల్ కేసులో పోలీసులు జోక్యం చేసుకోవడం తప్పు అని చెప్పారు. అలాగే అక్కడి నుంచి నడుచుకుంటూ రావులపాలెం పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి పోలీసు అధికారులకు వినతిపత్రం అందజేసారు.

### ఉత్తమ సమాజాభివృద్ధికి

# తోడ్పాటు అందించాలి

**:మానవత చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి**

**వేంపల్లె జనవరి 31 సూర్య న్యూస్:** ఉత్తమ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు.




ప్రొద్దుటూరుకు చెందిన మేడా వెంకట వీరబ్రహ్మం మానవత సంస్థకు బాడీ ఫ్రీజర్ ని విరాళంగా అందజేశారు. శుక్రవారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణంలో మానవత కుటుంబ సభ్యుల మధ్య బాడీ ఫ్రీజర్ ని ప్రారంభించారు. అనంతరం చైర్మన్ చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మానవత ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అడిగిన వెంటనే స్పందించి దాత వీరబ్రహ్మం తన మేనమామ కె.నరసింహులు జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్ ని అందజేసినట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని, సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత సహాయ చైర్మన్ కావలి క్రిష్ణతేజ, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్, ఉపాధ్యక్షుడు యోగేశ్వరబాబు, కుటుంబ సభ్యులు చల్లా బాలాజీ, రంగారెడ్డి, రంగయ్య, రాజారాం, మధు, అరుణ్, గంగయ్య, గోపి, సుభాష్, సురేంద్ర, చెంద్రాయుడు, రామాంజనేయరెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో నీళ్లు లేక

# ఇబ్బంది పడుతున్న ప్రజలు

**గన్నవరం జనవరి 31సూర్య న్యూస్** బాపు లపాడు మండలం బందారుగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో హ్యాండ్ పంపు రిపేర్ చేయించాలని మహిళలు



ఆందోళన చేపట్టారు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్య ఉన్నత అధికారులు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం పార్టీ నాయకుడు బర్రె లెనిన్.: కోటె,జయమ్మ అలుగుల బాలస్వామి, బల్లవరపు మాణిక్యం వడ్లమూడి రమేష్ బర్రె వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించిన మండల వ్యవసాయ అధికారి

**సి.బెళగల్ జనవరి 31 సూర్య న్యూస్** మండలం లోని మండల వ్యవసాయ కార్యాలయం నందు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ కందుల కొనుగోలు ప్రారంభ ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కందుల కొనుగోలు అధికారి బి.వీరయ్య(7981880384) , మండల ఉద్యానవనాధికారి మదన్మోహన్ గౌడ్ గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగు చేసినటువంటి కందులను ప్రభుత్వము 7550/- చొప్పున క్వింటం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కందులలో 12%



తేమశాతం కలిగి ఉండాలని తెలిపారు. కందుల కొనుగోలుకు సంచులు మరియు ట్యాగ్స్ ఉచితంగా ప్రభుత్వము ఇస్తుంది కావున రైతులు అమ్మదలుచుకునేవారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో నాయకులు ధనుంజయ ,మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్, మరియు బాలాజీ ,సోమేశ్వర్ రెడ్డి రైతులు జయరాముడు వ్యవసాయ సిబ్బంది వీఏఏ, ఆసిఫ్ ఎంపీఈ ఓ వెంకటేశ్వర్లు, సునంద తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## పదవీ విరమణ చేసిన రంగస్వామి
# హెచ్ఎంకు ఘన సన్మానం

**దేవనకొండ (రూరల్ )జనవరి 31సూర్య న్యూస్** మండల పరిధిలో ని వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న వై రంగస్వామి శుక్రవారం రోజు





పదవీ విరమణ గావించారని ఎస్ టి యు రాష్ట్రమాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్నవెల్లడించారు. ఈ సమావేశానికి ఇన్చార్జి తీసుకున్న హెచ్ఎం ప్రధాన సభాధ్యక్షులుగా వ్యవహరించారు ఈ సమావేశానికి సబ్ కలెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, నందవరం హెచ్ఎం రఘునాథ,డిప్యూటీ డిఇఓ నాగరాజు ,ఆదోని గవర్నమెంట్ గర్ల్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ సంజన మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు భారీగా ఈ సన్మాన సమావేశానికి హాజరయ్యారు. వీరిలో ప్రధానంగా ఎల్లారెడ్డి, శ్రీనివాసులు ఉచీరప్ప,అబ్రహాము శ్రీహరి నరసింహులు చంద్రశేఖర్ పరమేశప్ప, బాలరాజు, చింతా శ్రీనివాసులు, రంగన్న, హనుమంతప్ప వచ్చేరప్ప తదితర ఉపాధ్యాయులు హాజరై కస్తూరి వెంకటాపురంలోన పదవీ విరమణ చేసిన వై రంగస్వామి కి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు దృశ్యాలు కప్పి పూల దండలు వేసి ఘనంగా సన్మానం చేశారు.

## చంద్రబాబు పెట్టిన సూపర్ సిక్స్ అనేది ఒక బూటకం

**మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు**

**రావులపాలెం జనవరి 31 సూర్య న్యూస్ :** సూపర్ సిక్స్ అంతా బూటకమని చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు ధ్వజమెత్తారు.రావులపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సూపర్ సిక్స్ అనేది ఒక బూటక అబద్ధమని అధికారంలోకి రావడానికి చంద్రబాబు నాయుడు వేసిన పన్నాగంలో భాగమే ఈ సూపర్ సిక్స్ అన్నారు. ఇచ్చిన హామీలు మరిచి ఓటకో మాట మారుస్తూ కూటమి నాయకులతో కలిసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఎనిమిది నెలలు కావస్తున్నా పథకాలను అమలు చేయకుండా పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా జాప్యం చేస్తున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఏవైతే హామీలు ఇచ్చారో హామీలు నెరవేర్చే విధంగా పోరాడుతూ కోర్టుకు వెళ్లే ఆలోచన చేస్తున్నామని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ధ్వజమెత్తారు.తాను విజనరీ అని, సంపద సృష్టిస్తాను అని చెప్పిన చంద్రబాబుకు రాబోయే ఆర్థిక ఇబ్బందులు తెలియలేదా అని ప్రశ్నించారు. వచ్చే నెల 5వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫీజు పేరుతో ఉద్యమం చేయబోతుందని చెప్పారు.అలాగే ప్రతి పథకం పేదవాడి వరకు అందేందుకు మా పార్టీ కృషి చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చిర్ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**ఆదోని జనవరి 31సూర్య న్యూస్** ప్రపంచంలోని అన్ని సంస్కృతులకు మాతృక భారతీయ సంస్కృతి అని, అటువంటి భారతీయ సంస్కృతిని కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా



అందరూ ఆచరించడమంటే దేశ ప్రతిష్టను పెంచడమే నని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని పట్టణం, మేదరగేరిలో వెలసిన శ్రీ మల్లాలమ్మ దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక , సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమంతో ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో పలువురు ధార్మిక ప్రముఖులు ప్రసంగించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై గీతాప్రచారకులు యం. నాగరాజు స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎన్.భీమిరెడ్డి, మల్లాలమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు తిరుమలేశ్, యం.ఎస్. రాజు, యం.బి.బాబు, యుం.బి.రఘు, యం.ఎస్.రఘు, యం.ఎస్. బాబు, యం.బి. నరేశ్, రామాంజనేయులు, తిమ్మప్ప, రాజు ధర్మ ప్రచారకులు మహేశ్ శర్మ, సీతారాములు, సత్యనారాయణ, హరిసర్వోత్తమ రెడ్డి, సోమిరెడ్డి, భీమలింగేశ్వర రెడ్డి, వి.హిం.ప. మహిళా మండలి ప్రముఖులు రాధారెడ్డి, అరుణా రెడ్డి, లలితమ్మ, లక్ష్మీ, అనుపమ, నాగరత్నమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## మల్లన్న సేవలో హీరోయిన్ మీనాక్షి చౌదరి




**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 31 సూర్య న్యూస్** శ్రీశైలభ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను సంక్రాంతికి వస్తున్నాం మూవీ హీరోయిన్ మీనాక్షి చౌదరి శుక్రవారం దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. స్వామి ఆసీస్సులతో సినిమాకు మంచి ఆదరణ లభించిందని తెలిపారు. సుమారు రూ.300 కోట్ల బడ్జెట్ వసూలు చేసిందన్నారు. శ్రీశైలం స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు
# సమర్పించిన ఎమ్మెల్యే మద్దిపాటి

**ద్వారకాతిరుమల జనవరి 31సూర్య న్యూస్** ఆర్యవైశ్య కళ్యాణ మండప ఆవరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆత్మర్పణ రోజు సందర్భముగా ఆర్యవైశ్య ట్రస్ట్ బోర్డ్ సభ్యులు



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు టెస్ట్ సభ్యులు వేద పండితులు వేద మంత్రం వచ్చినలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ,మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, ఇమ్మడి శ్రీను,ఒ భాస్కరరావు, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, దేవరపల్లి వీరస్వామి చౌదరి,యేపూరి దాలయ్య,పోలిన శ్రీనివాస్,మట్టపర్తి రూపేష్ కుమార్,దాకారపు నరసింహమూర్తి, కోట అంజిబాబు,జుత్తిగ శ్రీనివాసరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విస్తార్ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వేధింపులు తట్టుకోలేక
# రావి సత్తిబాబు (35) అనే ఆటో డ్రైవర్ ఆత్మహత్య

**కృష్ణా బ్యూరో జనవరి 31సూర్య న్యూస్ :**









విస్తార్ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వేధింపులు తట్టుకోలేక రావి సత్తిబాబు ఆత్మహత్య గుడివాడ మండలం మోటూరు గ్రామంలో తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.భార్య పద్మావతి మీడియాతో మాట్లాడుతూ విస్తార్ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో తన భర్త రూ.7.80 లక్షల లోన్ తీసుకున్నాడని, ప్రతినెల 5వ తేదీన వాయిదాలు కట్టవలసి ఉండగా పది నెలల నుండి సక్రమంగా క, జనవరి నెల వాయిదా మాత్రం తనకు అనారోగ్యం కారణంగా కట్టలేకపోయామని ఆమె తెలిపింది .27 వ తేది ఉదయం కంపెనీ సిబ్బంది తన ఇంటికి వచ్చి డబ్బులు కట్టవలసిందేనని భీష్మించుకు కూర్చున్నారని, ఉదయం 11 గంటల నుండి రాత్రి 10:00 వరకు తన ఇంటిలోనే వారు ఉన్నారని, ఫోన్ ద్వారా వాళ్ల కంపెనీ సిబ్బందితో మాట్లాడించారని, తనకు అనారోగ్యం కారణంగా కట్టలేకపోయామని, త్వరలోనే చెల్లిస్తామని చెప్పామని ఆమె తెలిపింది. తన భర్త పోరంకి ఆటో స్టాండ్ లో ఆటో నడుపుతాడని, యూనియన్ మెంబర్ ఉన్నాడని తెలిసి ఈనెల 30వ తేదీ కంపెనీ యాజమాన్యం అక్కడికి వెళ్లి నా భర్తను అందరి ముందు అవమానపాలు చేశారని ఆమె తెలిపింది .రాత్రి ఇంటికి వచ్చిన తన భర్త మేము నిద్రిస్తుండగా పక్క గదిలోకి వెళ్లి సూసైడ్ లేఖ వ్రాసి ఉరివేసుకుని చనిపోయాడని ఆమె తెలిపింది. తన భర్త చావుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె తెలిపింది.గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ వేధింపులు తట్టుకోలేక చనిపోయిన సత్తిబాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని, ఫైనాన్స్ కంపెనీ వారిని కఠినంగా శిక్షించి లోను రుణమాఫీ చేయాలని, వారి పిల్లలు చదువుల నిమిత్తం ఐదు లక్షల రూపాయలు కంపెనీ వారు జమ చేయాలని అన్నారు. సత్తిబాబు కుటుంబానికి జనసేన పార్టీ తరఫున తాము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. చనిపోయిన సత్తిబాబుకు ఆరు సంవత్సరాల లోపు వయసు కలిగిన ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. గుడివాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.సత్తిబాబు మృతదేహాన్ని గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి మార్చురికి తరలించారు. మచిలీపట్నం ఉండి వచ్చిన గుడివాడ ఇంచార్జ్ డి.ఎస్.పి సిహెచ్ రాజా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు

**అమ్మవారికిసమర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు**



**కొత్తపేట జనవరి 31సూర్య న్యూస్ :** వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజు సందర్భంగా కొత్తపేటలోని వాసవీ అమ్మవారి ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పట్టు వస్త్రాలను సమర్పించారు.తొలుత పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలను అందజేశారు. అనంతరం సత్యానందరావు మాట్లాడుతూ అహింసను ప్రోత్సహించి తన ఆత్మార్పణ భక్తుల జీవితాలలో వెలుగులు నింపిన అమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న హుండి లెక్కింపు

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 31 సూర్య న్యూస్** శ్రీశైలంలో శుక్రవారం జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి 2, 59, 68, 400 నగదు రాబడిగా లభించింది. ఈ





హుండీ ఆదాయాన్ని భక్తులు గత 22 రోజులలో( 9.01. 2025 నుండి 30.1. 2025 వరకు) సమర్పించడం జరిగింది. ఈ నగదు తో పాటు 64 గ్రాముల 200 మిల్లీ గ్రాములు బంగారము, 3 కేజీల 170 గ్రాములు వెండి లభించాయి. అదే విధంగా యుఎస్ఏ డాలర్లు- 590, చైనా యూనాన్స్- 100, సౌదీ అరేబియా రియాల్స్- 5, కువైట్ దినార్స్-2, కెనడా- 10, యూఏఈ దిర్హామ్స్ -1090, సింగపూరు డాలర్లు- 14, ఖత్తారు రియాల్స్- 1, యూరోస్- 5,మలేషియా రింగిట్స్ - 23, యూకే పౌండ్స్ - 45,ఆస్ట్రేలియా డాలర్లు- 240,రష్యా రూబెల్స్- 30, మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండి లెక్కింపులో లభించాయి. పటిష్ట భద్రత ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును జరుపడం జరిగింది. ఈ హుండీ లెక్కింపులో దేవస్థానం అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్రా రవీంద్రా రెడ్డి పై కేసు
# తెలంగాణ నుంచి కేసు బదిలీ

**పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు : సిఐ నరసింహులు**



**పులివెందుల జనవరి 31 సూర్య న్యూస్:** వైకాపా సోషియల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రా రెడ్డి పై మాజీ మంత్రి వివేకానందరెడ్డి కుమార్తె సునీత పెట్టిన కేసు పులివెందుల బదిలీ అయిందని పట్టణ సిఐ నర సింహులు తెలిపా రు. శుక్రవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది జనవరి 2024 29వ తేదీన వైయస్ సునీత ఇడుపులపాయకు వచ్చిన సందర్భంగా ఆమెపై సోషల్ మీడియా మాధ్యమము అయినా పేస్ బుక్ నందు అసభ్యకర పోస్టులను రవీంద్ర రెడ్డి పెట్టడం జరిగిందని దీనిపై గత ఏడాది ఫిబ్రవరి 2 వ తేదీన హైదరాబాద్ సైబర్ పోలీస్ స్టేషన్ నందు సునీత ఫిర్యాదు చేయడం జరిగిందని, వారు విచారించి ఈ కేసు ను పులివెందులకు బదిలీ చేయడం జరిగిందన్నారు. దీనిపై గురువారం కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.వివిధ కేసుల్లో ప్రస్తుతం వర్రా రవీంద్రారెడ్డి నిందితుడిగా కడప సెంట్రల్ జైల్ లో రిమాండు ఖైదీగా ఉన్నారు, సిఐ నరసింహులు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో ఆత్మార్పణ దినోత్సవం

**మహామంగళ హారతి విశేష పూజలు...భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలు**

**వేంపల్లె జనవరి 31 సూర్య న్యూస్:** స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాత ఆత్మార్పణ దీనోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. శుక్రవారం అర్చకుడు ప్రసాద్ శర్మ వాసవిమాతకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చరణతో రాయవరం సురేంద్ర దంపతులు చండీహోమం చేశారు. అలాగే 15 మంది కన్యక మహిళలకు మంగళ స్నానాలు చేయించి తాంబూలం అందజేశారు. అనంతరం వాసవిమాతకు ఒడిబియ్యం పెట్టారు. మహిళలు అగ్నిగుండం ప్రవేశం చేసి తమ భక్తిని చాటుకున్నారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా కుటుంబ



సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, కామిశెట్టి ప్రవీణ్, గొనుగుంట్ల హరికృష్ణ, బైరిశెట్టి సునీల్, పచ్చిపులుసు ప్రవీణ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన
# పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టండి

**మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి**

**కర్నూలు జనవరి 31సూర్య న్యూస్** గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం సునయన ఆడిటోరియం లో వివిధ ఐసిడిఎస్ అంశాల అమలు పై మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి తో కలిసి మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్ లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ లోని పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మంచి పోషకాహారాలు అందిస్తున్నారన్నారు.. ఈ పోషకాహారం తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు రక్తహీనత, బరువు తక్కువ వంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు.. కావున అంగన్వాడి సెంటర్ లలో ఉన్న టీచర్లు, హెల్పర్లు నిబద్ధతతో పనిచేసి గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు పోషకాహారము సక్రమంగా అందజేయలన్నారు.. అదే విధంగా పోషకాహారమే కాకుండా చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యంగా ఉండే విధంగా పలు సూచనలు ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తూ వారిని ఆరోగ్యంగా ఉంచే విధంగా సూపర్వైజర్లు, సిడిపివోలు సక్రమంగా బాధ్యత నిర్వహించాలన్నారు.. దేశంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లలో కంటే మన రాష్ట్రంలో అంగన్వాడీ సెంటర్లలో మంచి పోషకాహారం అందించడం జరుగుతుం దన్నారు.. చిన్నపిల్లల మెదడు 1000 రోజుల లోపల



అభివృద్ధి చెందుతుందని, అంత లోపల పిల్లలకు సరైన పోషకాహారము అంగన్వాడీ కేంద్రాలలో అందించాలన్నారు.. తల్లి విద్యావంతురాలు అయితే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు.బాల్య వివాహాలు, మేనరిక వివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. ఆంధ్రప్రదేశ్ లో 1975వ సంవత్సరము నుండి ఐసిడిఎస్ కార్యక్రమాలు జరుగుతున్నావని, ప్రస్తుతానికి 50 సంవత్సరాలు పూర్తి అయినదన్నారు.. కావున రాష్ట్రంలో గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండకుండా చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను దేశంలో అగ్రగామిగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 1975వ సంవత్సరము నుండి ఐసిడిఎస్ కార్యక్రమాలు జరుగుతున్నాయని, 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఐసిడిఎస్ యొక్క కార్యక్రమాలు చాలా సక్రమంగా జరుగుతున్నప్పటికీ కొన్ని ప్రదేశాలలో పిల్లలు బరువు తక్కువగా, ఎత్తు తక్కువగా ఉండటం గర్భిణీ స్త్రీలు రక్తహీనత బాధపడటం వంటి సంఘటనలు ఇంకా చూస్తున్నామ న్నారు... వీటిని వెంటనే తగ్గించే విధంగా ఐసిడిఎస్ సిబ్బంది సమిష్టిగా చర్యలు తీసుకొని చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యాలు బాగు ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.అనంతరం డైరెక్టర్ మండలాల వారీగా అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న త్రాగునీరు, టాయిలెట్స్, కరెంటు మొదలగు విషయాలపై మరియు పిల్లల ఎత్తు, బరువు, రక్తహీనత, గర్భిణీ స్త్రీల రక్తహీనత పోషకాహార సరఫరా మరియు పిల్లల ఆరోగ్య పరిస్థితుల అంశాల పై సమీక్ష నిర్వహించి వారు వెనుకబడిన విషయాలలో తగు సూచనలు ఇచ్చారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్న పిల్లలకు